జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 18 మార్చి 2026 | సంపుటి: 19 | 01 | పేజీలు: 20 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఫల్గుణం, తిథి: ద్వాదశి - 20:45:45 వరకు నక్షత్రం: పునర్వసు - 09:35:50 వరకు కరణం: బవ - 09:38:55 వరకు, బాల: వ - 20:45:45 వరకు పక్షం: శుక్ల యోగం: సౌభాగ్య - 17:01:49 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మీ సాయం మాకక్కర లేదు..

- అమెరికా చాలా శక్తివంతమైన దేశం
- హర్మోజ్ జలసంధి వ్యవహారం చూసుకుంటాం
- మిత్ర దేశాలకు ట్రంప్ ఘాటు హెచ్చరిక

వాషింగ్టన్,మార్చి17(ప్రజాజ్యోతి): హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా

మిగతా1 2లో..

## ఢిల్లీ చేరుకున్న సిఎం రేవంత్

### పార్టీ నేత కెసి వేణుగోపాల్‌తో భేటీ

న్యూఢిల్లీ,మార్చి17(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. నేరుగా ఎఐసీసీ నూతన కార్యాలయం 'ఇందిరా భవన్'లో జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, వేం నరేందర్ రెడ్డి కూడా

మిగతా 2లో..

# అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం

## కాబూల్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి

- దాడిలో 400 మంది మృత్యువాత
- మంటల్లో చిక్కుకున్న ఆస్పత్రి భవనం
- దాడి ఘటనను తోసిపుచ్చిన పాక్



కాబూల్,మార్చి17(ప్రజాజ్యోతి): అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి చేసిందని.. ఈ దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని తాలిబన్లు ప్రకటించారు. ఈ దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలాఉంటే.. అఫ్గాన్ ప్రభుత్వ ఆరోపణల్ని పాకిస్థాన్ కొట్టిపడేసింది. కాబూల్‌లోని ఏ ఆస్పత్రిని కూడా తాము టార్గెట్ చేసుకోలేదని పేర్కొంది. అఫ్ఘానిస్థాన్

మిగతా 12లో..

# సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ పోయింది

- సిఎం సంతకానికే దిక్కులేకపోతే ఎలా
- ఎక్కడ పోయిందో సిట్ ద్వారా వెతికి పట్టండి
- ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది నిజం కాదా
- గత గవర్నర్ ప్రసంగాలకు.. నేటికి ఏం తేడా
- గవర్నర్ ప్రసంగంలోనే తప్పులు దొర్లితే ఎలా
- ఐటి సెక్రటరీ ఎవరో వారిని తొలగించండి
- ఢిల్లీకి వెళ్ల నిధులు తేకుండా.. నిధులు ఇచ్చి వస్తున్నారు
- 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుంది
- కాంగ్రెస్ గ్యారెంటీలకు.. ప్రభుత్వానికి జీరో వాల్యూ
- ధన్యవాద తీర్మానంపై ఎందుకు ధన్యవాదాలు తెలపాలి
- అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై కేటీఆర్ విసుర్లు
- ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు ఏదీ?
- పెండింగ్ డీఏల విషయంలోనూ జాప్యమెందుకు
- ఉద్యోగుల గడ్డు పరిస్థితులను పట్టించుకోని సర్కార్
- అసెంబ్లీలో విమర్శలు గుప్పించిన కేటీఆర్



హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం నడిచింది. చర్చలో కెటిఆర్ మాట్లాడుతుండగా పలు సందర్భాల్లో మంత్రులు ఆయన ప్రసంగానికి అడ్డుపడ్డారు. ఈ క్రమంలో నేనే రాజు.. నేనే మంత్రి' అని మిడిసిపడ్డ వారు సంపద మూటగట్టుకు పోలేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల హామీ దస్త్రంపై సీఎం సంతకం చేశారని 2023 నాటి గవర్నర్ ప్రసంగంలో ఉంది.

మిగతా 2లో..

### గత ప్రభుత్వ పాపాలను మరచి

# మాట్లాడొద్దు

## ఏమేం చేశామో లెక్కలతో సహా వివరిస్తామన్న భట్టి

- రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతాం
- అభివృద్ధి ఎజెండాగా మా ప్రయాణం
- జాతీయ పార్టీగా ఢిల్లీకి వెళుతూనే ఉంటాం
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు
- కేటీఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రులు



హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ మాట్లాడుతున్నంత సేపు మంత్రులు పలు అంశాల్లో తిప్పి కొట్టారు. గత హయాంలో చేసిన తప్పులు మరచి, ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. చేస్తున్న అభివృద్ధిని అభినందించి, తగిన సూచనలు చేస్తే మంచిదని అన్నారు. కేటీఆర్ దారి తప్పి మాట్లాడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. 'పదేళ్లు అధికారంలో ఉండి మహిళా సాధికారతను గాలికి వదిలేశారు. మీ ఇంటి ఆడబిడ్డపై మీకు

మిగతా 2లో..

## నందిని సిధారెడ్డికి సీఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): ప్రముఖ కవి, రచయిత నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం–2025 లభించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నందిని సిధారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. కరోనా మహమ్మారి కాలంలో మానవాళి ఎదుర్కొన్న సంక్షోభాలను, మానవ సంబంధాల విచ్ఛిన్నతలను

మిగతా 12లో..

## యువతకు ఉన్నత విద్యామండలి కొత్త కోర్సులు

- యూజీ అండ్ పీజీ విద్యార్థుల కోసం 39 స్పెషల్ కోర్సులు
- విజన్ 2047 లక్ష్యంగా కార్యాచరణ
- ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): తెలంగాణ యువత కోసం ఉన్నత విద్యామండలి ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ఆధునిక సాంకేతికతకు అనుసంధానం చేస్తూ కొత్త కోర్సులు ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. 'యూజీ అండ్ పీజీ కోర్సెస్ న్యూ అండ్ ఎమెర్జింగ్ ఏరియాస్' అనే అంశంపై మంగళవారం టి-సాట్ వేదికగా ఏర్పాటు చేసిన ప్రత్యేక

మిగతా 12లో..

### హ్యామ్ రోడ్ల పేరుతో 18వేల కోట్ల

# కుంభకోణం

- కమిషన్ల కోసం 10 శాతం మొబిలైజేషన్ చెల్లింపు
- కాంగ్రెస్ ఎన్నికల ఖర్చు కోసం రేవంత్ సన్నాహాలు
- మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత హరీష్ రావు ఆరోపణలు



హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి సంచలన ఆరోపణలు వెలువడ్డాయి. అసెంబ్లీలో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్రంలో భారీ కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. హ్యామ్ రోడ్ల పేరిట సుమారు రూ.18 వేల కోట్ల స్కాం జరుగుతోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆనాడు మొబిలైజేషన్

మిగతా 12లో..

### రోహిత్ రెడ్డి వ్యవహారంపై

# బీఆర్ఎస్ సీరియస్

- షోకాజ్ నోటీసులు జారీచేసిన గులాబీ పార్టీ
- వారంలోగా సవివరమైన వివరణ ఇవ్వాలని ఆదేశం
- లేకుంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరిక



హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ బిగ్ షాక్ ఇచ్చింది. రోహిత్‌కు పార్టీ అధిష్ఠానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. డ్రగ్స్ కేసుకు సంబంధించిన ఆరోపణల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. 'డ్రగ్స్ కేసులో మీ ప్రమేయం ఉన్నట్లు మీడియా ద్వారా వార్తలు వచ్చాయి.


మిగతా 12లో..

## రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో కీలక నిర్ణయం

- విచారణకు సిట్ ఏర్పాట్లు చేస్తూ ప్రభుత్వం ఆదేశం
- చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు

హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు

మిగతా 12లో..

# సంపాదకీయం

## సమాజానికి చీడలా..డ్రగ్స్ మహమ్మారి !

ఉడ్తా పంజాబ్... పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది.గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి. ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచే యాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత శనివారం రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమీపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్‌ఎస్‌ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంచర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధికారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ న క్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తి స్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినప్పుడు తాను సిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చా నని బెంగళూరుకు చెందిన కౌశిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తు మందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని శనివారం జరిగిన పార్టీలో తీసుకున్నారా...? అంతకు ముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పరీక్షలు చేసినపుడు ఆరుగురు డ్రగ్స్ వాడగా, అందులో ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తంగా ఈ కేసుతో పాటు గతంలో పట్టుబడ్డ కేసులను కూడా విచారించాలి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డవారు డ్రగ్స్ పార్టీలకు అలవాటు పడుతున్నారు. తెలంగాణలో గతంలో సినీ రంగాన్ని కూడా మాదకద్రవ్యాల కేసు ఓ కుదుపు కుదిపింది. కానీ ఆ కేసు ఆచూకీ లేకుండా పోయింది. వీటిని ఇలాగే వదిలేస్తే రేపు సమాజానికి సవాల్‌గా మారుతుందని గుర్తించాలి. ఉడ్తా పంజాబ్ కాదు..ఉడ్తా తెలుగు రాష్ట్రాలుగా మారినా ఆశచర్యం లేదు. గంజాయి, డ్రగ్స్‌పై రాజకీయ కేసులే కాకుండా మామూలుగా కూడా ఎక్కడా ఎవరు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజం చెడిపోక ముందే మేల్కోవాలి.

# సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ పోయింది



మొదటిపేజీ తరువాయి..

ఏళ్లు గడిచినా సీఎం సంకల్పం, చిత్తశుద్ధి ఏమైంది?తొలి క్యాబినెట్‌లోనే ఆరు హామీలకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. బహిరంగ వేదికపై సీఎం సంతకం చేసిన దస్త్రం ఏమైందన్నారు. సీఎం ఫైల్‌కే దిక్కు లేకపోతే కాంగ్రెస్ మాటలు ఎవరు నమ్ముతారని, మాయమైన దస్త్రం కోసం సిట్ ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు.కాంగ్రెస్ నేతలు దిల్లీ వెళ్లి నిధులు తెస్తారనుకుంటే.. నిధులు ఇచ్చి వస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గాదులు, ఉషస్సులు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. ప్రజల జీవితాల్లో వెలుగులేవని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం డిజాస్టర్ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు.. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎగనామాలు.. పంగనామాలు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల కోసం కోటి 25 లక్షల మంది చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయని కేటీఆర్ ప్రశ్నించారు. గ్యారంటీ కార్డులు బాకీ కార్డులుగా మారి వెక్కిరిస్తున్నాయని అన్నారు. ఇండియా క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ గెలిచింది.. అదే 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చారాణా పని చేసి.. బారాణ చేసినట్లుగా చెప్పుకుంటుందని అన్నారు. నేనే రాజు.. నేనే మంత్రి అని మిడిసి పడితే మూటకట్టుకుని పోతారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి సంతకం చేసిన ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీలో ముంచుతున్న ఇండ్లకు జీరో వాల్యూ కాదు.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేసిన తొలి సంతకానికి జీరో వాల్యూ అని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డులకు, డిక్లరేషన్లకు ప్రజల్లో జీర వాల్యూ అని అన్నారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే కర్ణుడిని అని చెప్పుకుంటున్నాడని.. ఆయన ఎన్నికల ముందు దానకర్ణ.. ఇప్పుడు కుంభకర్ణ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ల కోసం ఢిల్లీ నుంచి విమానాలు వేసుకుని వచ్చారని.. కానీ వాటిని అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ఇక తెలంగాణ ప్రజల సొమ్మును పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రచారం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు.

పాలకులు ప్రజలకు ఇచ్చిన మాటను నెలబెట్టుకోవాలని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. కానీ గవర్నర్ ప్రసంగానికి విలువ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నరేండ్లలో రెండున్నర లక్షలు అందుకున్న కుటుంబాన్ని చూపించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమైందని అడిగారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైందని నిలదీశారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని మండిపడ్డారు. గ్యారంటీలు, హామీల అమలు విషయంలో ఎందుకింత నిర్లక్ష్యమని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇవ్వలేదని నిండు సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పలేదా అని అడిగారు. పదే పదే అబద్దాలు వల్లె వేస్తే లాభం ఎవరికి అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరనింద ఆత్మస్తుతి మానుకోవాలని హితవుపలికారు. మోసాల కాలంలో నిజాలు చెప్పడమే అతి పెద్ద విప్లవం కాదా అని వ్యాఖ్యానించారు. ఇకపోతే 2023లో ఐటీ ఉద్యోగుల సంఖ్య 9.46లక్షలు. తాజాగా గవర్నర్ ప్రసంగంలో ఆ సంఖ్య 9.39లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 7వేల ఉద్యోగాలు తగ్గాయనేది వాస్తవమా? కాదా?ఉద్యోగాలు ఎందుకు తగ్గాయి? బీఆర్ఎస్ హయాంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తక్కువగా వచ్చినా రాష్ట్రాన్ని దీటుగా నిలబెట్టాం. మనది కేంద్రంపై ఆధారపడే రాష్ట్రం కాదని కేటీఆర్ అన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మహిళా సంఘాలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. 'రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు జీవో చూపించండి. ఇక్కడే రాజీనామా చేసి నేను వెళ్లిపోతాను' అంటూ సవాల్ విసిరారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించవద్దంటూ డిప్యూటీ సీఎంకు సూచించారు. భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు అబద్ధమని.. రాష్ట్రంలోని మహిళలంతా చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నది తప్పు మాట అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలని సినిమా చూపించిందే కాంగ్రెస్ అని.. సోనియా గాంధీని బలిదేవత అని తాము అనలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు , పెండింగ్ డీఏల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆయన ఎండగట్టారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పీఆర్సీ వేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేటికీ ఆ దిశగా అడుగులు వేయకపోవడం ఉద్యోగ వర్గాలను వంచించడమేనని ఆయన విమర్శించారు. పీఆర్సీ గడువు ముగిసి 27 నెలలు కావస్తున్నా ఇంకా పత్తా లేదని, అలాగే 5 డీఏలు బాకీ ఉండటం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. కేవలం సర్వీసులో ఉన్న ఉద్యోగులే కాకుండా, రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి రాష్ట్రంలో అత్యంత దయనీయంగా మారిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ చేసిన తర్వాత రావాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందక, ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు సుమారు 80 మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించారని ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సంబంధించి పలు ఉదాహరణలను ప్రస్తావిస్తూ.. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి కూడా డబ్బులు లేక, తమకు రావాల్సిన సొంత సొమ్ము కోసం ఎదురుచూస్తూ ప్రాణాలు వదిలిన ఘటనలు కలచివేస్తున్నాయని పేర్కొన్నారు. 60 లక్షల రూపాయల వరకు బెనిఫిట్స్ రావాల్సిన ఇన్స్పెక్టర్లు, హెడ్ మాస్టర్లు అప్పుల ఒత్తిడితో గుండెపోటుకు గురై మరణించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన విమర్శించారు. మరోవైపు నిరుద్యోగుల విషయంలోనూ ప్రభుత్వం మాట తప్పిందని కేటీఆర్ మండిపడ్డారు. గత ఏడాది జూన్ 2న ప్రారంభిస్తామన్న 'రాజీవ్ యువ వికాసం' పథకం ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని ఎద్దేవా చేశారు. తన పార్టీ అధిష్టానానికి వెయ్యి కోట్లు ఇచ్చే సత్తా ఉందని చెప్పుకునే ముఖ్యమంత్రి, రాష్ట్రం కోసం కష్టపడి పనిచేసిన ఉద్యోగులకు , భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను ఎందుకు చెల్లించడం లేదని ఆయన నిలదీశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగుల పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, పీఆర్సీ ప్రక్రియను వేగవంతం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఢిల్లీ చేరుకున్న సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

పాల్గొన్నారు. భేటీలో తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఇకపోతే తాజా రాజకీయాలతో పాటు, వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలపైనా చర్చించారని తెలుస్తోంది. తెలంగాణ నుంచి కూడా పలువురు నేతలు ప్రచారంలో పాల్గొనబోతున్నారు. ఇందులో సిఎం రేవంత్ కూడా ఉన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు కేసి వేణుగోపాల్‌కి వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మీ సాయం మాకక్కర లేదు..

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ విషయంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. 'మాకు ఎవరి అవసరమూ లేదు. అమెరికా శక్తిమంతమైన దేశం. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు.

యుద్ధ నౌకలను పంపించాలన్న ట్రంప్ అభ్యర్థనపై నాటో దేశాలు ఆచితూచి స్పందించిన విషయం తెలిసిందే. యుద్ధ నౌకలను పంపే విషయమై చర్చలు జరుగుతున్నాయని యూకే పేర్కొంది. జపాన్ కూడా దాదాపుగా ఇదే ప్రకటన చేసింది. తమకు యుద్ధ నౌకలను పంపే యోచనే లేదని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. అసలు తమను ఈ విషయమై ఎవరూ సంప్రదించలేదని కూడా ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ పేర్కొన్నారు. ఇక ట్రంప్ అభ్యర్థనను జర్మనీ నిర్మొహమాటంగా తోసి పుచ్చింది. యుద్ధం ప్రారంభించే ముందు అమెరికా గానీ ఇజ్రాయెల్ గానీ తమను సంప్రదించలేదని జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు కొన్ని చట్టపరమైన పరిమితులు ఉన్నాయని చెప్పారు. ఐక్యరాజ్య సమితి, ఐరోపా సమాఖ్య, నాటో నుంచి తమకు అనుమతులు లేవని చెప్పారు. ఇరాన్ విషయంలో నాటో దేశాల నుంచి తాను ఆశించిన స్పందన లేకపోవడంతో ట్రంప్ గతంలోనూ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమిలో భాగమైనా కూడా వారు అమెరికాకు సాయం చేసేందుకు ముందుకు రావట్లేదని అన్నారు. సమిష్టి రక్షణ బాధ్యతను పట్టించుకోవట్లేదని విమర్శించారు. హోర్ముజ్ జలసంధిని పట్టించుకోకపోతే నాటో దేశాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని కూడా హెచ్చరించారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్రమవుతుండటంతో చమురుపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో చమురు నౌకల రవాణాపై ఇరాన్ పట్టు సాధించడంతో ఇంధన భయాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అక్కడికి యుద్ధ నౌకలను పంపాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపును మిత్ర దేశాలతో పాటు చైనా తోసిపుచ్చాయి. నాటో కూటమి కూడా ముందుకురాలేదు. ఈ దేశాలు నౌకలను పంపినా, పంపకపోయినా అన్ని విషయాలను గుర్తుంచుకుంటామని ట్రంప్ బెదిరింపు ధోరణిలో మాట్లాడిన సంగతి తెలిసిందే. తన చైనా పర్యటననూ వాయిదా వేసుకుంటానని హెచ్చరించారు.

### గత ప్రభుత్వ పాపాలను మరచి

# మాట్లాడొద్దు

మొదటిపేజీ తరువాయి..

మార్క విమర్శించారు. 'పదేళ్లు అధికారంలో ఉండి మహిళా సాధికారతను గాలికి వదిలేశారు. మీ ఇంటి ఆడబిడ్డపై మీకు ఏ గౌరవం ఉందో రాష్ట్రమంతా చూస్తోంది. కానీ రాష్ట్ర మహిళల గౌరవంపై చిన్న చూపు వద్దు. రాష్ట్రాన్ని అభాసుపాలు చేయాలనే ఆలోచన మంచిది కాదని భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని బీఆర్ఎస్ ఆరోపించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ది చేకూరుతుందనేది లెక్కలతో చెబుతామని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. అర్హులైన 53 లక్షల మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని వివరించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ప్రభుత్వాన్ని కేటీఆర్ విమర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. రూ.22,500 కోట్లతో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'మీలా మేము ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వకుండా వదల్లేదు. మూడు ఎకరాలు ఇస్తామని ఇవ్వకుండా వదిలేయలేదు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేయలేదు. మీరు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కడుతూనే ఈ పనులన్నీ చేస్తున్నాం' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ.. ఈ విషయాన్ని కేటీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. టెక్నికల్‌గా మాట్లాడితే బీఆర్ఎస్ ఒక్క రూపాయి కూడా రుణం ఇవ్వలేదన్నారు. మహిళలంటే ఎందుకు చులకన అని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మహిళా సాధికారతపై కేటీఆర్ హేళనగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'మీరు పావలా వడ్డీ ఇవ్వలేదు.. మేము ఇస్తున్నాం. గోబెల్స్ ప్రచారంలో బీఆర్ఎస్‌ను మించిన వారు ఈ ప్రపంచంలోనే ఎవరూ లేరు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్కడ ఉండేవారు. ఈరోజు కాంగ్రెస్‌పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారు' అంటూ కేటీఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగంలో ఎంవోయూ, పెట్టుబడులపై ఆయన వివరణ ఇచ్చారు. సిఎం పదేపదే ఢిల్లీకి వెళుతున్నారని



కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తిప్పికొట్టారు. కేంద్రంతో కొట్లాడి అయినా నిధులు తెచ్చి, రాష్ట్రాన్ని బాగు చేస్తామని అన్నారు. ప్రధాన మంత్రిని కలవడంలో తప్పేముందని అన్నారు. గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్ష సభ్యులు సలహాలు ఇస్తారని ఆశించామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని.. దిల్లీకి ఎన్నిసార్లయినా వెళ్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలుస్తున్నామన్నారు. ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఎన్నోసార్లు దిల్లీకి చక్కర్లు కొట్టారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి కేటీఆర్ సలహాలు, సూచనలు ఇస్తారని అనుకున్నామని.. ఎవరో రాసిన స్క్రిప్ట్‌ను చదువుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారంటూ విమర్శించారు. ప్రధానమంత్రి దగ్గరకు కేటీఆర్ ఎన్నిసార్లు వెళ్లారో లెక్క తీయాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్నిసా÷-లంల్గ÷నా ఢిల్లీకి వెళతామని.. ప్రధానిని మంత్రులను కలుస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి బీఆర్ఎస్‌లా తాము ఢిల్లీకి వెళ్లడం లేదని అన్నారు. కేటీఆర్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో ఎ÷-లాప్ అయింది బీఆర్ఎస్ అంటూ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

## ఆ తీయటి గొంతుకలు ..హనీ ట్రాప్

హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): మారుతున్న పరిస్థితుల రీత్యా ఒంటరితనానికి అలవాటు పడే యువతను లక్ష్యంగా చేసుకొని సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. ఈ నేపథ్యంలో సైబర్ మోసాలపై ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు హైదరాబాద్ నగర పోలీసులు. ఇందులో భాగంగా 'ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం.. ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు అంటూ యువతను ఆకర్షించే రీతిలో సోషల్ మీడియాలో వస్తోన్న యాడ్స్‌పై ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు. అయితే, దీని వెనుక ఉన్నది తీయని మాటలు కాదు.. నిలువునా దోపిడీ చేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు అని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.

యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని నేరగాళ్లు పన్నుతున్న హనీట్రాప్ ఇది. ఈ వీడియోల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదు. అవన్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలే. మాయమాటలకు బుట్టలో పడి వారు సూచించిన యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటే ముప్పు కొనితెచ్చు కున్నట్లే. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే, మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి అధీనంలోకి వెళ్లిపోతాయి. ఇక రాత్రిపూట సరదాగా మాట్లాడదామని వీడియో కాల్ చేశారో.. ఇక అంతే. అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్‌పై ఉన్న మీ ముఖాన్ని రికార్డ్ చేస్తారు. ఆ తర్వాత దాన్ని మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్‌లోని బంధుమిత్రులకు పంపుతామంటూ బ్లాక్‌మెయిలింగ్ చేస్తూ సెక్స్‌టార్షన్‌కు దిగుతారు. దీంతో పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయం అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయం
మిషన్ భగీరథ సర్కిల్, హన్మకొండ
టెండరు నోటీస్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన నెం.ఎఇఇ3/69/2024-25, తేది 16-03-2026
(02) పనులకు సంబంధించిన టెండర్ ప్రకటన హనుమకొండ జిల్లా, హసన్‌పర్తి మండలంలో చేపట్టాల్సిన (02) పనుల కోసం మొదటి పిలుపు (02) హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి ప్రొసీడింగ్స్ నెం.115/డిఎంఎఫ్‌టి/సిసిఒ/2024-25, తేది: 17-10-2025 ద్వారా మంజూరు చేయబడిన పనులు. పనుల స్థలం: హనుమకొండ జిల్లా, హసన్‌పర్తి మండలంలోని దత్తాత్రేయ (పెంబర్తి గ్రామానికి చెందిన ఆవాసం) కు రూ. 82.00 లక్షల అంచనా వ్యయంతో, మరియు రెడ్డి కాలనీ (అనంతసాగర్ గ్రామానికి చెందిన ఆవాసం) కు రూ. 35.00 లక్షల అంచనా వ్యయంతో ఓహెచ్‌ఎస్‌ఆర్ నిర్మాణం మరియు తాగునీటి సౌకర్యాల కల్పన (1వ పిలుపు). నిధులు: డిఎంఎఫ్‌టి గ్రాంట్. ఈ టెండర్లు 23-03-2026 నుండి 06-04-2026 సాయంత్రం 4:00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ https://tenders.telangana.gov.inలో అందుబాటులో ఉంటాయి. తదుపరి వివరాలను హనుమకొండ, ఎంబి సర్కిల్, పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయం నుండి పొందవచ్చు. సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎంబి సర్కిల్, హన్మకొండ
R.O.No.17126-PP/CL/ADVT/1/2025-26, Date: 17.03.2026

## రంజాన్ జగ్నీకి రాత్ సందర్భంగా పోలీసు బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల





**ఖానాపూర్ మార్చి 17(ప్రజాజ్యోతి)** : జగ్నీకి రాత్ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని మసీదుల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల సోమవారం రాత్రి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన మసీదులైన గుల్జార్ మసీదు, జామ మసీదులను సందర్శించిన జిల్లా ఎస్పీ, అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు, సిబ్బందికి అవసరమైన సూచనలుచేసారు ముస్లిం సోదరులు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించుకునేలా భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని అన్నారు. మసీదు లకు ప్రార్థన నిమిత్తం వచ్చే సోదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లను సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు కృష్ణ, సమ్మయ్య, ఎస్.ఐలు రవీందర్, నర్సయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అక్రమ మొరం తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు

**పలు గ్రామాలు సందర్శించిన జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల**





**ఖానాపూర్ మార్చు 17(ప్రజాజ్యోతి)** : అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు జరిపినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల హెచ్చరించారు నిర్మల్ జిల్లాలోని అన్ని మండలాల పై రెవెన్యూ పోలీస్ శాఖల ఆధ్వర్యంలో పర్యవేక్షించి చట్టపరంగా శిక్షలు పడేలా చేస్తామని అన్నారు. జిల్లాలో అక్రమ త్రవ్వకాలపై జరిగే కట్టుదిట్టమైన చర్యల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, సంయుక్తంగా సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో జరుగుతున్న మొరం త్రవ్వకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మొరం త్రవ్వకాల నిర్వహణ విధానాన్ని పరిశీలించిఅనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అక్రమ త్రవ్వకాలు గుర్తించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, తో పాటు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ సంధ్యా రాణి, ఎస్.ఐ శ్రీకాంత్,గ్రామ సర్పంచ్ కరిపే రవళి విలాస్, తదితరులు పాల్గొన్నారు

## నేడు రంజాన్ సందర్భంగా సింగరేణి ముస్లిం ఉద్యోగులకు ఫెస్టివల్ అడ్వాన్స్



**మంచిర్యాల, 17, మార్చి (ప్రజా జ్యోతి)** : రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు ఫెస్టివల్ అడ్వాన్స్ చెల్లించాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్) యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు కార్పొరేట్ పర్సనల్ విభాగం సర్క్యులర్ ను విడుదల చేసింది. రంజాన్ పండుగ ఈ నెల 21న జరగనున్న నేపథ్యంలో ముస్లిం ఉద్యోగులకు ఫెస్టివల్ అడ్వాన్స్ ఇవ్వనున్నట్లు ఉత్తర్వులు తెలిపారు. మైన్స్ యాక్ట్ ప్రకారం సెలవులకు అర్హత పొందిన అన్ని స్టాఫ్ మరియు రెగ్యులర్ ఉద్యోగులు, బదిలీస్, ట్రైనీలకు 25,000 ఫెస్టివల్ అడ్వాన్స్ చెల్లించనున్నారు. అలాగే మైన్స్ యాక్ట్ ప్రకారం లీవ్‌కు అర్హత పొందని ఇతర తాత్కాలిక కార్మికులు, బాడ్లీస్, ట్రైనీలకు 12,500 చెల్లించనున్నారు. ఈ ఫెస్టివల్ అడ్వాన్స్ మొత్తాన్ని ఈ నెల 18న సంబంధిత ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. చెల్లించిన అడ్వాన్స్ మొత్తాన్ని ఏప్రిల్ 2026 జీతం నుంచి ప్రారంభమయ్యేలా పది సమాన నెలవారీ వాయిదాలలో వసూలు చేయనున్నారు. అయితే ఈ నెలలో పదవీ విరమణ పొందే లేదా మెడికల్‌గా అనర్హులుగా ప్రకటించబడిన ఉద్యోగులకు ఫెస్టివల్ అడ్వాన్స్ చెల్లించరని స్పష్టం చేశారు. అలాగే సంబంధిత క్యాలెండర్ సంవత్సరంలో డ్యూటీకి హాజరు కాకుండా అనుమతి లేకుండా గైర్హాజరు అయిన ఉద్యోగులకు కూడా ఫెస్టివల్ అడ్వాన్స్ వర్తించదని సర్క్యులర్‌లో స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో పాత్రికేయులది కీలక పాత్ర

- ఎస్‌సిటి చైర్మన్ సాయిని ప్రసాద్



**జన్నారం, మార్చ్ 17(ప్రజాజ్యోతి)** : ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేశాలా పత్రికలలో రాసి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో పాత్రికేయులది కీలకపాత్ర అని ఎస్.సి.టీ చైర్మన్, టి ఎస్ ఎం వి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు చిలువేరు నరసయ్య, మండల అధ్యక్షుడు గాజుల లింగన్న గౌడ్,ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్,కోశాధికారి శీల చంద్ర శేఖర్,ఉపాధ్యక్షులు మేడ మురళి,కొండపెల్లి ప్రశాంత్, ప్రచార కార్యదర్శి గోనెసత్యం, సంయుక్త కార్యదర్శులు నిమిష కవి రాజేందర్,ఐలవేని నరసయ్య, మధిర సతీష్, ముఖ్య సలహాదారులు పూదరి సత్యనారాయణ, తాటి శ్రీనివాస్,కందుల రమేష్ మరియు వెంకట పనిరాజులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాయిని ప్రసాద్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి మాజీ అధ్యక్షుడు నరసయ్య ఎంతో కృషి చేశారని,ప్రస్తుత నూతన కార్యవర్గం కూడ మిగితా పనులను పూర్తి చేయాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్‌గా భావించే పాత్రికేయ రంగం ప్రజా సమస్యల పరిష్కారం సమాజ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చెట్పెల్లి సత్యం,వొల్లాల నర్సా గౌడ్,జునుగురి మల్లయ్య,సింగం రమేష్,వినోద్,రాము తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు**

**ప్రజలు ఆందోళన చెందవద్దు**

**కలెక్టర్ అభిలాష అభినవ్**








**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చి 17, (ప్రజాజ్యోతి)** : జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా, భద్రతా ప్రమాణాల అమలును పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని గ్యాస్ సిలిండర్ గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యాస్ సరఫరాలో జరుగుతున్న జాప్యం, గోదాం నిర్వహణలో భద్రతా ప్రమాణాల లోపాలపై ఆమె ఏజెన్సీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వినియోగదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, సిలిండర్ బుకింగ్ చేసిన తర్వాత వినియోగదారులు ఏజెన్సీల వద్దకు రావాల్సిన అవసరం లేదని, నిర్ణీత గడువులోగా సిలిండర్లు గ్రామాలకు డోర్ డెలివరీ చేయాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. సిలిండర్ల సరఫరాలో జాప్యం జరిగితే లేదా వినియోగదారులకు ఇబ్బందులు కలిగితే సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని, అసత్య ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. జిల్లాలో సరిపడా నిల్వలు ఉన్నాయని, యథావిధిగా సరఫరా జరుగుతుందని చెప్పారు. గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టించడం, కృత్రిమ కొరత సృష్టించడం లేదా బ్లాక్‌లో విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గోదాం లోపల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉన్న ప్రదేశంలో అవసరమైన ఫైర్ ఎక్స్టింగ్విషర్లు ఉండాలని ఆదేశించారు. భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. తక్షణమే తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జిల్లాలోని గ్యాస్ గోదాములను తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలపై సమగ్ర చెక్‌లిస్ట్ రూపొందించాలని ఆదేశించారు. ఫైర్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని నిబంధనలు పాటించని ఏజెన్సీలపై చట్టప్రకారం భారీ జరిమానాలు విధించాలని సూచించారు. గ్యాస్ గోదాముల నిర్వహణ, భద్రతా చర్యల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని హెచ్చరించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసీల్దార్ సంధ్యారాణి, రెవెన్యూ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో కార్మిక సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య
- సింగరేణి వ్యాప్తంగా గనులు, డిపార్ట్మెంట్ల వద్ద ఏఐటీయూసీ ధర్నాలు





**మంచిర్యాల, 17, మార్చి (ప్రజా జ్యోతి)** : సింగరేణి సంస్థలో కార్మికులకు సంబంధించిన అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, వాటిని తక్షణమే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, విభాగాల వద్ద ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతిపత్రాలను అధికారులకు అందజేశారు. మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ డివిజన్ పరిధిలో కూడా అన్ని గనులు, విభాగాల్లో ధర్నాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, సింగరేణిలో కార్మికుల సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా వారసత్వ ఉద్యోగాలను పాత విధానంలోనే కొనసాగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంస్థకు రావలసిన సుమారు 50 వేల కోట్ల బకాయిలను వెంటనే రాబట్టాలని కోరారు. కార్మికుల సొంతింటి కలను నెరవేర్చేందుకు చర్యలు తీసుకోవాలని, కోల్ ఇండియాలో అమలవుతున్న విధంగా సింగరేణి అధికారులకు ఉన్న పెర్క్స్‌పై ఇన్కమ్ టాక్స్‌ను యాజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు. అలాగే నూతన గనులను ప్రారంభించడం, మారుపేరుల సమస్యలు పరిష్కరించడం, కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని సూచించారు. గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 18 నుంచి "సేవ్ సింగరేణి" పేరుతో జాతా ప్రారంభమవుతుందని, శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఆర్కే-7 గని నుంచి ప్రారంభమై 29న కొత్తగూడానికి చేరుకుని, 30న భారీ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కంది కట్ల వీరభద్రయ్య, ముష్కే సమ్మయ్య, బ్రాంచ్ నాయకులు ఎస్.కే. బాజీ సైదా, ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్ర మోహన్, నాయకులు బద్రి బుచ్చయ్య, అఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శులు దాడి రాజయ్య, మురళీ చౌదరి, మోతే లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేక కథనం**

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో వసూలు కానీ భారీ పన్ను బకాయిలు



**వసూళ్లు అయినవి 12.12 కోట్ల బకాయిలు**

**వసూళ్లు కావలసినవి 18.58 కోట్లు బకాయిలు**

**ఈ ఆర్థిక సంవత్సరాంతానికి వసూళ్లకు ఉన్నవి కొన్ని రోజులు మాత్రమే**



**మంచిర్యాల, 17,మార్చి (ప్రజా జ్యోతి)** : మంచిర్యాల జిల్లాలోని పూర్వపు మంచిర్యాల మున్సిపాలిటీ ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్‌గా మారిన తర్వాత 60 డివిజన్ల పరిధిలో 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులు, నీటి పన్నులు, ఇతర వసూళ్లు ఆశించిన స్థాయిలో రావడం లేదు. ఈ నెల 12 వరకు ఉన్న అధికారిక గణాంకాల ప్రకారం నగరపాలక సంస్థకు రావాల్సిన పన్నుల్లో గణనీయమైన మొత్తం ఇంకా బకాయులు ఉన్నాయి .వసూళ్లు అయినవి 12.12 కోట్ల బకాయిలు కాగా ఇంకా వసూళ్లు కావలసినవి 18.58 కోట్లు బకాయిలు. ఈ ఆర్థిక సంవత్స రాంతానికి వసూళ్లకు ఉన్నవి కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో నగరపాలక సంస్థ ఉత్పంటకు గురి అవుతుంది మంచిర్యాల మున్సిపల్ నగరపాలక సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను దీని పరిధిలో మొత్తం 50,082 ఆస్తులపై 30.70 కోట్ల పన్ను డిమాండ్ నమోదైంది. ఇందులో ఇప్పటివరకు 12.12 కోట్లు మాత్రమే వసూలు కాగా, ఇంకా 18.58 కోట్లు బకాయిగా ఉన్నట్లు అధికారిక లెక్కల ద్వారా వెల్లడి అయ్యాయి. మొత్తం వసూళ్ల శాతం సుమారు 40 శాతం మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది.





**కేటగిరీ వారీగా పరిశీలిస్తే......** మిక్స్‌డ్ ఆస్తులు 2,141 ఉండగా వీటిపై 3.97 కోట్ల డిమాండ్ ఉంది. ఇందులో 2.13 కోట్లు వసూలు కాగా 1.83 కోట్లు బకాయిగా ఉన్నాయి. వసూళ్ల శాతం 53.78 శాతంగా ఉంది. నాన్ రెసిడెన్షియల్ ఆస్తులు 2,034 ఉండగా 4.10 కోట్ల డిమాండ్ నమోదైంది. ఇందులో 2.26 కోట్లు వసూలు కాగా 1.83 కోట్లు బకాయిగా ఉన్నాయి. వసూళ్ల శాతం 55.2 శాతంగా ఉంది. రెసిడెన్షియల్ ఆస్తులు 45,907 ఉండగా వీటిపై 22.63 కోట్ల డిమాండ్ ఉంది. ఇందులో 7.71 కోట్లు మాత్రమే వసూలు కాగా ఇంకా 14.91 కోట్లు బకాయిగా ఉన్నాయి. ఈ విభాగంలో వసూళ్ల శాతం కేవలం 34.11 శాతం మాత్రమే ఉండటం గమనార్హం. ప్రజలు, వ్యాపార వాణిజ్య సంస్థల వారు ఈ ఏడాది కూడా ప్రభుత్వం నుంచి "రిబేట్" (రాయితీ) ప్రకటిస్తారనే ఆశతో పన్నులు చెల్లించడాన్ని వాయిదా వేస్తున్నట్లు సమాచారం. దీంతో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో అన్ని రకాల పన్నుల వసూళ్లు మందకోడిగా సాగుతున్నాయనే ప్రచారం సాగుతోంది.పన్నులు సకాలంలో చెల్లించకపోతే నగరాభివృద్ధి పనులపై ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచిర్యాల మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌గా 60 డివిజన్లతో ఏర్పడిన తర్వాత ఇటీవల ఎన్నికల జరిగాయి. కొత్తగా మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు అధికారంలోకి వచ్చారు. ఈ పన్ను బకాయిల గురించి ప్రత్యేక సమావేశాన్ని కూడా నిర్వహించారు. మేయర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ధర్ని మధుకర్ కు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి విషయంలో దృఢ నిశ్చయంతో ఉన్నారు. అందుకే అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలంటే తప్పనిసరి భారీ మొత్తంలో నిధులు అవసరం పడతాయి కనుక, కార్పొరేషన్ పరిధిలో పేరుకుపోయిన కోట్లాది రూపాయల వసూళ్లపై నజర్ పెట్టారు. భారీగా పేరుకుపోయిన పన్నుల వసూళ్లకు ఈ వార్షిక సంవత్సరంలో ఈనెల చివరిది కావడంతో కొద్దిరోజులు మాత్రమే ఉండడంతో అధికారుల ద్వారా పన్ను బకాయిలను రాపాట్టుకోవడానికి అన్ని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఆశించినంత బకాయిలు కట్టడానికి ప్రజలు వ్యాపారస్తులు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. ప్రభుత్వం ద్వారా 'రిబేట్ 'లాంటి ఏదైనా ప్రకటన వస్తుందో ఏమో అని ఎదురుచూస్తున్నారు.

ఈ పన్నుల విషయమై మేయర్ ధర్ని మధుకర్ మాటల్లో..

**నగర అభివృద్ధికి పన్నులు త్వరగా చెల్లించాలి - మేయర్ ధర్ని మధుకర్...**

ఈ పన్నుల అంశాన్ని "ప్రజాజ్యోతి" ప్రతినిధి మేయర్ ధర్నీ మధుకర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్ది రోజులే మిగిలి ఉన్నాయని, నెలాఖరు నాటికి ప్రజలు మరియు వ్యాపార వాణిజ్య సంస్థల వారు తమ పన్నులు చెల్లిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నగరాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పన్నులు సకాలంలో చెల్లించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇక మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్ మాటల్లో......

**పన్నులు చెల్లించని వారికి నోటీసులు ఇస్తాము, సకాలంలో పనులు చెల్లించి సహకరించాలి : జి అన్వేష్,నగరపాలక సంస్థ కమిషనర్**

మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధిలో పన్నుల వసూళ్లను ముమ్మరం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జి. అన్వేష్ తెలిపారు. కన్నులు చెల్లించని వారిపై చ చర్యలు రేపటినున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇప్పటివరకు 30 కోట్ల లక్ష్యానికి గాను 13 కోట్లు మాత్రమే వసూలైనట్లు తెలిపారు.ప్రతిరోజూ 30 లక్షల వరకు ఆదాయం వస్తుందని, లక్ష్యాన్ని చేరుకోవడానికి డివిజన్ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు.. ఇంకా పన్నులు చెల్లించని వారికి వెంటనే నోటీసులు జారీ చేయనున్నట్లు కమిషనర్ కష్టం చేశారు. ముఖ్యంగా పెద్ద బకాయిలు ఉన్న వారికే మొదటగా నోటీసులు జారీ చేసి, బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కమిషనర్ తెలిపారు. ఇదిలా ఉండగా జి.ఎచ్.ఎం సి పరిధిలో ఈ బకాయిల విషయం లో ఒక స్కీం ను ప్రకటించారు .బకాయిలపై వేసే వడ్డీ పై 90 శాతం రిబేట్ ఇస్తామని తెలిపారు . మరి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా ఇలాంటి ఏదైనా ఒక స్కీము ను సంబధిత ఉన్నత అధికారుల అనుమతితో ప్రకటించే అవకాశాన్ని కూడా ఆలోచిస్తున్నట్లు సమాచారం . మరి ఈ నెల ఏడాది ముగిసే లోగా కనీసం వంద శాతం కాకున్నా 85 నుంచి 90 శాతం వరకు అయిన పేరుకుపోయిన కోట్ల రూపాయల బకాయిలు వసూళ్లు అవుతాయా లేదా చూడాలి మరి.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చి 17, (ప్రజ జ్యోతి)** : శ్రీ సాయి పంజా మ్యాన్ పవర్ సొసైటి ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు శ్రీ సాయి పంజా మ్యాన్ పవర్ ఒక ప్రకటనలో తెలిపారు. కుంటాల ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో 2 కంప్యూటరు ఆపరేటర్లు, 2ఆఫీసు సబార్డినెట్ పోస్టులు ఉన్నాయని తెలిపారు. దారఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఈ నెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నిర్మల్ జిల్లా వాసులై ఉండాలని తెలిపారు. కావాల్సిన అర్హతలు ఎంప్లాయి మెంట్ కార్డ్, డిగ్రీ మేమో,ఇంటర్ మేమో,టెన్త్ మేమో, PGDCA సర్టిఫికేట్, ఆధార్ కార్డ్, 2 పాస్ ఫోటో సైజు ఫోటోలు, బ్యాంక్ అకౌంటు జిరాక్స్ ,నివాస ధృవీకరణ పత్రం, ఇంటర్ మేమో,టెన్త్ మేమో తో ఆఫీసు సబార్డినేట్ కి అప్లయ్ చేసుకోవచ్చని తెలిపారు. అడ్రస్ శ్రీ సాయి పంజా మ్యాన్ పవర్ ఇంటి నెంబర్ 7-1-47,పంజేష గల్లీ,నిర్మల్ ఆఫీసులో సమర్పించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకోసం 7075750751, 9440018767 అనిల్ సంప్రదించాలని తెలిపారు. ఇట్టి ఉద్యోగ ప్రకటనలో సవరణలు లేదా రద్దు పరిచేందుకు శ్రీ సాయి పంజా మ్యాన్ పవర్‌కి సంపూర్ణ అధికారం ఉంది అని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- ఇచ్చోడలో బిజెపి ధర్నా
- తహసిల్దార్‌కు వినతి పత్రం



**ఇచ్చోడ, మార్చి 17, (ప్రజా జ్యోతి)** : ఇచ్చోడ మండల కేంద్రములో మంగళవారం భారతీయ జన తా పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చకుండా మోసపురిత పాలనా సాగిస్తూ ప్రజలను మభ్యపెడుతన్న సం దర్భములో మేనిఫె స్టోలో ఇచ్చినా హామీలనూ వెంటనే అమలు చేయాలని కోరుతూ మండల తహసిల్దార్‌కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్య క్షుడు టేహారే రమేష్, జిల్లా ప్ర ధాన కార్యదర్శి మాధవ్ రావ్ ఆమ్టే, బోథ్ నియోజక వర్గక న్వినర్ కదం బాబారావు, పా ర్టీనాయకులు భీమ్ రెడ్డి, కొ ల్లూరి శేఖర్, అంబేకర్ పాం డురంగ్, హరన్ సుభాష్ పటే ల్, బొడ్డు సత్యప్రకష్, నరాల శ్రీనివాస్, జాదవ్ కసబ్ చంద్, వినాయక్ రావ్, నానాజీ, దాము పటేల్, విద్యాసాగర్ రెడ్డి, రఫిక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ





**మంచిర్యాల, 17, మార్చి (ప్రజాజ్యోతి)** : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ ఆదేశాల మేరకు భువనగిరి గురుకుల డిగ్రీ కళాశాలలో ఈ నెల 11, 12 తేదీలలో "కాన్ఫ్లుయెన్స్--2కే 26" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల డిగ్రీ కళాశాలల నుండి సుమారు 1600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక పోటీలు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, ఫైర్లెస్ ఫుడ్, ఉపన్యాసం, వ్యాసరచన, ఆన్‌లైన్ క్విజ్, టెక్నోవిజన్, సైన్స్ ఎగ్జిబిషన్, క్రీడా పోటీలు వంటి పలు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మంచిర్యాల గురుకుల డిగ్రీ కళాశాలకు చెందిన పి. అక్షిత (బి.ఏ ద్వితీయ సంవత్సరం) విద్యార్థిని "థింక్ ఇట్ ఆన్‌లైన్ క్విజ్" విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. అలాగే ఎ.దీపిక (ఎం.పి.సి ద్వితీయ సంవత్సరం) విద్యార్థిని వ్యాసరచన పోటీలో తృతీయ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.రామాక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ డా.జి.అనూషతో పాటు అధ్యాపకులు విజేత విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## పొనకల్ రైతు వేదికలో రైతులకు కిట్ల పంపిణీ



**జన్నారం, మార్చ్ 17 (ప్రజాజ్యోతి)** : జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ రైతు వేదికలో మంగళవారం రోజున జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ రైతు శిక్షణ కార్యక్రమంలో భాగంగా జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌కు ఎన్నుకోబడిన ధర్మారం, లింగయ్య పల్లె, చింతలపల్లె గ్రామాలకు చెందిన 125 మంది రైతులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రకృతి వ్యవసాయంపై పలు సూచనలు చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, జన్నారం క్లస్టర్ మల్యాల త్రిసంధ్యలు 125 మంది రైతులకు కిట్లతో (బ్యాగ్, క్యాలెండర్, పెన్,నోట్ బుక్, డైరీ, టోపి) పాటు ఐడి కార్డులను అంద చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు దివ్య, అక్రమ్, సర్పంచులు కొత్తపల్లి వనిత శ్రీనివాస్, పంజాల సురేష్, ఉపసర్పంచ్‌లు పిండి నరేష్, మహేందర్, రైతులు పాల్గొన్నారు.

# గృహ గ్యాస్ దుర్వినియోగంపై కఠిన చర్యలు

-:10 డొమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం... బ్లాక్ మార్కెటింగ్‌పై కట్టడి

మహబూబ్‌నగర్, మార్చి 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో గృహ అవసరాలకు సంబంధించిన వంట గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగం, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు. ఈ మేరకు జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అడ్డాకల్, మూసాపేట



పోలీస్ స్టేషన్ పరిధుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీలలో గృహ వినియోగానికి కేటాయించిన గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. మొత్తం 10 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ తెలిపారు. స్వాధీనం చేసిన సిలిండర్లను అడ్డాకల్‌లోని మా బాలాజీ భారత్ గ్యాస్ గ్రామీణ వితరణ కేంద్రానికి భద్రపరిచేందుకు అప్పగించినట్లు వెల్లడించారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగం, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

# ఎస్సీ యువతకు స్వయం ఉపాధి బాటలు

- 90% వరకు సబ్సిడీతో ఆర్థిక సహాయం - కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, మార్చి 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు.

2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.1 లక్ష నుంచి రూ.3 లక్షల వరకు యూనిట్లకు 90 శాతం వరకు సబ్సిడీతో పాటు బ్యాంకు సహాయం (70% వరకు) అందిస్తారని చెప్పారు. అలాగే రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు యూనిట్లకు 50% నుంచి 60% వరకు సబ్సిడీ మంజూరు చేస్తారని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కార్యక్రమాలకు లబ్ధిదారులను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు.

అభ్యర్థుల వయస్సు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండాలని సూచించారు. కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షల లోపు ఉండాలని తెలిపారు. రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు తప్పనిసరిగా సమర్పించాలని స్పష్టం చేశారు. బీపీఎల్‌కు చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

అర్హులైన అభ్యర్థులు షెడ్యూల్డ్ కులాల సహకార సేవా సంఘం (ఎస్సీ కార్పొరేషన్) టీ జి ఓ బీ ఎం ఎం ఎస్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు మార్చి 24 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు.

ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సేవా సంఘం కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నం.105ను సంప్రదించవచ్చని, 9849905996 మొబైల్ నంబర్‌కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఒకే రోజు ఆరు సాధారణ డెలివరీస్

ఐజ (ప్రజా జ్యోతి) మార్చి 17 మంగళవారం ఒకే రోజు ఆరు సాధారణ కాన్పులు

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ జి.చంద్రకళ నేతృత్వంలో ఒకే రోజు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గర్భిణీ స్త్రీలకు ఆరు సాధారణ కాన్పులను చేశారు.ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డి.ఎం.హెచ్.ఓ మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ ఆదేశానుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీలకు 99 శాతం నార్మల్ డెలివరీలు చేయాలి మిగిలిన 1% జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయాలనే తెలిపారు ఉన్నతాధికారుల సలహాల సూచనలను మేరకే సాధారణ కాన్పులు చేయడం సాధ్యమైందని అన్నారు.ఈ విషయమై ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ సిబ్బంది ఆమెను అభినందించారు.ఈ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ,ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలకు ఇది నిదర్శనమని అన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున నార్మల్ డెలివరీలు మా సిబ్బంది చేస్తున్నారు. జిల్లాలోనే ఎన్నోసార్లు ముందుండి అవార్డులు అందుకున్నారని గుర్తు చేశారు.

# ప్రార్థవదేహానికి నివాళులర్పించిన

బాసు హనుమంతు నాయుడు,ఐజ మున్సిపల్ చైర్మన్ సీ.ఎం. సురేష్

అలంపూర్ డివిజన్ ఐజ మండలం (ప్రజా జ్యోతి) మార్చి 17: అయిజ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు కుమారుడు కె.రాజ్ గోపాల్ గుండెపోటుతో మంగళవారం ఉదయం మృతి చెందాడు అట్టి విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ప్రార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బసు హనుమంతు నాయుడు, ఐజ మున్సిపల్ చైర్మన్ సీ.ఎం.సురేష్ ఈ కార్యక్రమంలో కురువ పల్లయ్య,రాము నాయుడు,కురవ పల్లయ్య,మద్దిలేటి, మల్లికార్జున,నరసప్ప,లక్ష్మణ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల మార్చి 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలో మహిళల జనాభా,ఉద్యోగినిల సంఖ్య ఎక్కువే కాబట్టి జిల్లా అభివృద్ధిలో వారు కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గద్వాల ఐడిఓసి సమావేశపు





మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మహిళలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ,జిల్లాలోని పలు సామాజిక సమస్యలను నిర్మూలించేందుకు తమ వంతుగా కృషి చేస్తారని ఇటీవల స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన మహిళ సర్పంచులు,కౌన్సిలర్లను ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగిందని తెలిపారు.బాల్యవివాహాలను చేయడం వలన కలిగే దుష్పరిణామాలను గురించి వివరిస్తూ,వీటి నిర్మూలనకు సహకరించాలన్నారు.జిల్లాలో ఇటీవల పాస్కో కేసులు ఎక్కువగా నమోదు కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై పిల్లలకు అవగాహన కలిగించాలని,వేధింపులకు గురైన మహిళలు ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తేనే తప్పు చేసినవారికి శిక్షలు వేయడం జరుగుతుందన్నారు.వరకట్న వేధింపులు,ఇతర సమస్యలను పరిష్కరించేందుకు సఖీ కేంద్రంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జనాభా గణన చేపట్టే నాటికి జిల్లాలో మహిళల అక్షరాస్యత శాతం పెరిగేందుకు కృషిచేయాలన్నారు.లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని పేర్కొన్నారు.ఇందిర మహిళా శక్తి పథకంలో భాగంగా ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను అందజేస్తుందని,మహిళలు వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.అమ్మాయిల పట్ల వివక్ష చూపడం సరికాదని,వారికి పౌష్ఠికాహారం అందేలా చూడాలన్నారు.అలాగే వివిధ రంగాలకు చెందిన మహిళలు ప్రసంగించారు.అంతకుముందు పలు విద్యాసంస్థల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అనంతరం మహిళల సంక్షేమంపై రూపొందించిన గోడ పత్రికలను విడుదల చేశారు.కార్యక్రమానికి హాజరైన పలువురు కౌన్సిలర్లు,సర్పంచులు,మహిళ ఉద్యోగులకు,నృత్య,నాటక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థినిలకు కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,అదనపు ఎస్పి శంకర్,గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి,డిడబ్ల్యుఓ సునంద,డీఈవో విజయలక్ష్మి,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి,డిసిపిఓ నరసింహ, పలువురు మహిళ సర్పంచులు,కౌన్సిలర్లు,మహిళా ఉద్యోగులు,మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

వనపర్తి ప్రతినిధి, మార్చి 17 (ప్రజాజ్యోతి): వనపర్తి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన రహదారి భద్రత కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ రహదారులపై

గుర్తించిన బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో సర్వీస్ రోడ్లు, హైమాస్ట్ లైట్లు, బ్లింకింగ్ లైట్లు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. విలియంకొండ వద్ద అనధికారిక యు-టర్న్ మూసివేసినట్లు వెల్లడించారు. అయితే ప్రమాదాలు ఇంకా జరుగుతున్నందున మూల కారణాలను గుర్తించి మరిన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన చోట అండర్‌పాస్‌లు నిర్మించడం, రాంగ్ రూట్ ప్రయాణాలను అరికట్టాలని ఆదేశించారు. పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లపై ప్రమాదాల నివారణకు పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ట్రాఫిక్




నియమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అధిక లోడుతో ప్రయాణించే ఆటోలు, బైక్‌లపై ముగ్గురు ప్రయాణించే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బీ అధికారి దేశ్యా నాయక్, డీసీఆర్‌బీ డీఎస్పీ బాలాజీ నాయక్, ఆర్టీవో మమత, ఎస్సైలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డిజిటల్ జనగణనకు జిల్లా సిద్ధం..

అభివృద్ధి ప్రణాళికలకు కీలకం - కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, మార్చి 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ) అభివృద్ధి సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, ప్రణాళికల రూపకల్పనలో జనాభా గణన కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో చార్జి అధికారులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు వేడుకలో ఆమె





ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న తొలి జనగణన ఇదేనని, 2011 తర్వాత 2021లో జరగాల్సిన గణన కోవిడ్ కారణంగా ఆలస్యమై 2027లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత కొన్ని సంవత్సరాలలో జనాభా, సామాజిక పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. జనగణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడుతుందని వివరించారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్‌లిస్టింగ్, హౌస్ ఎన్యూమరేషన్) ప్రక్రియ మే 11, 2026 నుంచి జూన్ 9, 2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. రెండవ దశలో జనాభా గణన (పాపులేషన్ ఎన్యూమరేషన్) ఫిబ్రవరి 2027లో నిర్వహించబడుతుందని, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని వెల్లడించారు. ఈసారి దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో జనగణన నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల ద్వారా గణన చేపడతారని, ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునేందుకు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ప్రత్యేక పోర్టల్ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. మొదటి దశలో ఇంటి నిర్మాణం, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల, మరుగుదొడ్ల లభ్యత, వంటగది వంటి అంశాలతో పాటు టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, వాహనాలు వంటి గృహ సౌకర్యాలపై మొత్తం 33 ప్రశ్నల ద్వారా వివరాలు సేకరించనున్నట్లు తెలిపారు. జనాభా గణన ఒక బాధ్యతతో పాటు సవాలుతో కూడుకున్న ప్రక్రియ అని పేర్కొంటూ, అధికారులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిని, ప్రతి వ్యక్తిని తప్పకుండా గణనలో చేర్చాలని, వలస కూలీల వివరాలను కూడా నమోదు చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేసి, పైస్థాయి అధికారులతో సమన్వయం చేస్తూ గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ కార్యాలయానికి చెందిన అధికారి అర్ధనారీశ్వర సామి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సి.ఎం.ఎం.ఎస్ పోర్టల్ వినియోగంపై వివరించారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ అన్ని శాఖల సమన్వయంతో జనగణనను విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో జడ్‌పి సీఈఓ, ఇంచార్జి డిపిఓ వెంకట రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీస్ క్రీడల్లో జోగులాంబ జోన్‌కు 40 పతకాలు-విజేతలకు డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్ సన్మానం

గద్వాల మార్చి 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచి జోగులాంబ జోన్‌కు గౌరవం తీసుకువచ్చిన పోలీసు క్రీడాకారులను జోన్-VII డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్,ఐపీఎస్ ఘనంగా సన్మానించారు.మంగళవారం మహబూబ్‌నగర్‌లోని జోన్-VII డీఐజీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జోన్ పరిధిలోని ఐదు జిల్లాలకు చెందిన పోలీసు క్రీడాకారులు పాల్గొన్నారు.ఇటీవల సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఫిబ్రవరి 16 నుంచి 21 వరకు నిర్వహించిన 4వ,తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026లో జోగులాంబ జోన్ పోలీసు బృందం మొత్తం 40 పతకాలు సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. ఇందులో 14 బంగారు,10 వెండి,16 కాంస్య పతకాలు ఉన్నాయి.ఈ సందర్భంగా డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్ మాట్లాడుతూ,పోలీస్ విధుల్లో ఉన్న మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం,క్రమశిక్షణ,జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మరింత రాణించాలని,ఓటమి చెందిన వారు నిరుత్సాహపడకుండా తమ లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగాలని సూచించారు.పోలీస్ విధులు ఎంత కఠినమైనవైనా క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచడం అభినందనీయమని ఆయన అన్నారు.జిల్లాల వారీగా పతకాల వివరాలు ఇలా ఉన్నాయి:

జోగులాంబ గద్వాల్ జిల్లా-4 బంగారు,7 కాంస్య (మొత్తం 11);మహబూబ్‌నగర్ జిల్లా-2 బంగారు,3 వెండి,5 కాంస్య(మొత్తం 10);నాగర్ కర్నూల్ జిల్లా-2 బంగారు,1వెండి (మొత్తం 3);వనపర్తి జిల్లా-5 బంగారు,6 వెండి,4 కాంస్య(మొత్తం 15);నారాయణపేట్ జిల్లా-1 బంగారు(మొత్తం 1)మిక్స్‌డ్ ఈవెంట్స్‌లో 4 కాంస్య పతకాలు సాధించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి,వనపర్తి ఎస్పీ సునిత రెడ్డి,నాగర్ కర్నూల్ ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్, నారాయణపేట్ ఎస్పీ డా.వినీత్ జి,జోగులాంబ గద్వాల్ ఎస్పీ టి.శ్రీనివాసరావు,తదితర అధికారులు,క్రీడాకారులు పాల్గొన్నారు.




# గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగింపే ప్రజలకు జీవనాధారం.

సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి, కూలీలకు 200 రోజులు పని కల్పించాలని కేంద్ర బిజెపి విధానాలపై మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సమావేశాల్లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, వికసిత్




భారత్, గ్యారంటీ ఫర్యోజన, విద్యుత్తు చట్టం,వి బి జి రామ్ జి అనే బిల్లును తీసుకొచ్చిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్లో మంద బలంతో, అఖిలపక్ష రాజకీయ పార్టీలతో ఏమాత్రం చర్చలు, సంప్రదింపులు లేకుండా ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి ప్రజాస్వామిక విధానాలకు పాల్పడిందని విమర్శించారు. ఉపాధి హామీ ఇకపై చట్టంగా ఉండబోదని,అది కేవలం ఒక పథకంగా మాత్రమే ఉంటుందని తెలిపారు. ఉపాధి హామీ చట్టంలో యంత్రాలను ఉపయోగించేవారు కాదని కేవలం మానవ శ్రమ మాత్రమే ఉండేదని, కానీ వీబిజిరాంజీ బిల్లులో ఉపాధిలో యంత్రాలు,యంత్ర పరికరాలను వినియోగించుకోవచ్చు అని చట్టం చేశారని, దీనివల్ల కూలీలకు పని దినాలలో కోతలు పెరుగుతాయని, ధనవంతులకు లాభాలు పెరుగుతాయని తెలిపారు.దేశంలో గ్రామీణ కూలీల ఉపాధిని దెబ్బతీయడానికి,సంక్షేమం నుండి తన బాధ్యతను తప్పించుకోవడానికి ప్రభుత్వం ఈ విధంగా చేసిందన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని చట్ట రూపంలో కాకుండా సంక్షేమ పథక రూపంలో అమలు చేయడం వల్ల ప్రజల ఉపాధికి హామీ ఉండబోదని నిధుల సంఖ్యను సైతం తగ్గించారని తెలిపారు. ఉపాధి హామీకి మూడు లక్షల కోట్లు అవసరం ఉండగా కేవలం 90 వేల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. ఒకవైపు కూలీలకు కేటాయింపులలో కోతలు పెడుతూ మరోవైపు కూలీలకు పని దినాలు పెంచామని గొప్పలు చెబుతున్నారని విమర్శించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి,విబిజి రామ్ జీ బిల్లు రద్దుచేసి, కూలీలకు పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, అర్హులైన వారందరికీ పింఛన్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణయ్య, మండల నాయకులు గోపాల్ దిన్నె గ్రామ సర్పంచ్ వెంకటస్వామి, సిపిఎం మండల నాయకులు ఆశన్న ,నక్క ఈశ్వర్,వి కృష్ణయ్య,బాలగౌడు,సిహెచ్ వెంకటయ్య, మంజుల, నిరంజన్, తిరుపతయ్య, రంగస్వామి, వెంకటేష్ గౌడ్, నవీన్,రాముడు,వెంకటమ్మ, బుచ్చమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై నరేష్ కుమార్ కు ఘనంగా సన్మానం.

విపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నరేష్ కుమార్ ను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాట్లాడుతూ ఎస్సై



నరేష్ కుమార్ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను త్వరగతిన పరిష్కరించాలని కోరారు మండలంలో శాంతి భద్రత పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు కృష్ణయ్య మండల నాయకులు వి కృష్ణయ్య బాల గౌడ్ ఈశ్వర్ నిరంజన్ ఆశన్న ఉపసర్పంచ్ వెంకటస్వామి రంగస్వామి రాములు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీమా ఫేజ్-1 కాలువ పూడిక తీత పనులకు శ్రీకారం

రైతుల సాగునీటి సమస్యలకు పరిష్కారం దిశగా గ్రామాలలో సర్పంచుల అడుగులు

కొల్లాపూర్ మార్చి 17 ప్రజా జ్యోతి శ్రీరంగాపూర్ నుండి రామాపురం వరకు బీమా కాలువ ఫేజ్-1 పరిధిలో సంగినేనిపల్లి,తూముకుంట, సంపత్రావ్ పల్లి,నగర్లబండ తండా,బొల్లారం,కొండూరు గ్రామాల పంట పొలాలకు సాగునీరు అందించే కాలువ శుద్ధి పనులు నేడు తడకలి తండా గ్రామ శివారులోని కాలువ దగ్గర తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాంస్కృతిక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు గారి ఆదేశాల మేరకు బొల్లారం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి కొండూరు గ్రామ సర్పంచ్ కేతూరి ధర్మతేజ గ్రామ పెద్దలు పూజ కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు.గత నాలుగు రోజుల క్రితం నాగర్ల బండ తండ సమీపంలోని బిడ్జి కాలువ ను సందర్శించిన విషయం విధితమే ఈ సందర్భంగా జూపల్లి గారి దృష్టికి బొల్లారం,కొండూరు గ్రామాల నాయకులు సుదర్శన్ రెడ్డి,నల్లపోతుల గోపాల్ లు కాలువలో



జమ్ము,మట్టి,చెట్లు పేరుకుపోయి సాగునీరు రావడంలేదని విన్నవించిన నేపథ్యంలో దాదాపు 7 కిలోమీటర్ల మేర ఉన్న ఈ కాలువ పూడికతీత పనులను నేడు ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పూడిక తీయకపోవడంతో సుమారు 6,500 ఎకరాలకు సాగునీరు అందకుండా రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కాలువలో పేరుకుపోయిన జమ్మూ మట్టి కంప చెట్లను తొలగింపు పనులను వేగవంతం చేశారు,దీని ద్వారా రైతులు వారి పంటలకు సాగునీరు అందెందుకు మార్గం సుగమనం కానుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో బొల్లారం,కొండూరు గ్రామ ఉపసర్పంచ్ లు శ్రీనివాసులు గౌడ్,వడ్డేమాన్ రాముడు ఆయా గ్రామాల నాయకులు గ్రామ పెద్దలు పెద్దకృష్ణరావు,మీనిగ శ్రీను,కృష్ణయ్య, మినిగా సత్తి, దొబ్బలి వెంకటయ్య,పీజీ పరుశురాముడు,మెంబర్ కూరుమయ్య,రెడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులకు ఔట్సోర్సింగ్ సిబ్బంది నియామకానికి ముఖ్యమంత్రికి వినతి

- గ్రేటర్ వరంగల్ లో 250 ఔట్సోర్సింగ్ ఉద్యోగాలకు గ్రీన్ సిగ్నల్ దిశగా అడుగులు
- శానిటేషన్ బలోపేతానికి సీఎం ఎనుముల రేవంత్ రెడ్డిను కలిసిన ప్రజాప్రతినిధులు -- నెలాఖరులో ఆమోదం సాధ్యమని హామీ



**వరంగల్, మార్చి 17 (ప్రజాజ్యోతి) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్బ సేవలను మరింత మెరుగుపరచడానికి కీలక నిర్ణయం తీసుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. నగరంలో పరిశు భ్రతను బలోపేతం చేయడానికి 250 మంది ఔట్సోర్సింగ్ సిబ్బందిని నియమించేందుకు అనుమతి మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిను ప్రజాప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే మరియు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు.

ప్రస్తుతం ఈ నియామకాల ప్రతిపాదనకు సంబంధించిన ఫైల్ మున్సిపల్ శాఖ ఉన్నతాధికారుల వద్ద పరిశీలనలో ఉండగా, దానిని ఈ మార్చి నెలాఖరు నాటికి ఆమోదించాలని ప్రతినిధులు ముఖ్యమంత్రిని కోరారు. నగరంలోని శానిటేషన్ సేవలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు ఈ నియామకాలు ఎంతో అవసరమని వారు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, ఫైల్ను త్వరితగతిన పరిశీలించి మార్చి నెలాఖరు నాటికి మంజూరు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో జనాభా పెరుగుదల, నగర విస్తరణ నేపథ్యంలో శానిటేషన్ సిబ్బంది కొరత స్పష్టంగా కనిపిస్తున్నదని, ఈ 250 మంది నియామకం ద్వారా సమస్యకు కొంతవరకు పరిష్కారం లభించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

- ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి మార్చి 17 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త మంద ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించగా, మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిబి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ ర్యాగింగ్పై అవగాహన కార్యక్రమం

- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ర్యాగింగ్ వంటి అనుచిత చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ర్యాగింగ్ నిషేధానికి సంబంధించి అమల్లో ఉన్న చట్టాల ప్రకారం, ర్యాగింగ్ ఒక శిక్షార్హ నేరమని, దీనికి పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. మెడికల్ విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే వైద్యులుగా ఎదగాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని పేర్కొంటూ, పరస్పర గౌరవం, సహకారం మరియు స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు. అవసరమైతే యాంటీ ర్యాగింగ్ హెల్ప్లైన్ నంబర్ 1800-180-5522 లేదా డయల్ 100 వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ కే. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ కే. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ బి. శ్రీధర్ రావు, పోలీస్ అధికారులు మరియు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతకు నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ వెంటనే ప్రకటించాలి..!

- సంగెం తహసీల్దార్కు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి







**సంగెం, మార్చి 17 (ప్రజాజ్యోతి) :** యువతకు జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి వృద్ధాప్య వితంతు వికలాంగుల పింఛన్లు కళ్యాణ లక్ష్మి గృహ నిర్మాణ పథకం రైతులకు రైతు భరోసా సమస్యల పరిష్కారం చేయాలని రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపుమేరకు సంగెం తహసీల్దార్కు భారతీయ జనతా పార్టీ సంగెం మండల శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సంగెం మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు, ఎల్గుర్ రంగంపేట గ్రామ సర్పంచ్ బెజ్జంకి శేషాద్రి, ఉపసర్పంచ్ పెద్దగోని శ్వేత, జిల్లా నాయకులు ఎండి రహమతుల్లా,జక్క చేరాలు నరహరి సమ్మిరెడ్డి వడ్డే దేవేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పవన్ సాయి అనిల్ దాసరి కుమారస్వామి దాసరి నరేష్ బోనాల గోపాల్ గోనె ముకుందం భూక్య మల్లేష్ బానోత్ సతీష్ గజ్జల అశోక్ శ్రీకాంత్ బోనాల కొమురయ్య రంగరాజు కృష్ణ సాయి కృష్ణ నరేందర్ రమణ అభిలాష్ రెడ్డి ఇమ్మడి సమ్మయ్య వేల్పుల ఎల్లయ్య శ్రీనివాస్ గౌడ్ రమణచారి హెచ్ స్వామి జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత అభివృద్ధితోనే జీవన నాణ్యత మెరుగుపడుతుంది

- డా. ఎం.డి రాజ్ మహ్మద్
- ప్రసంగిస్తున్న వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ఎం.డి.రాజ్ మహ్మద్. డాక్టర్ ఎం.డి.రాజ్





**హనుమకొండ మార్చి 17 (ప్రజా జ్యోతి) :** వ్యక్తిగత అభివృద్ధి ద్వారా జీవన నాణ్యతను మెరుగు పరుచుకోవచ్చని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ ఎం.డి. రాజ్ మహ్మద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం వరంగల్ హంటర్ రోడ్లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠంలో "వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు" అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఎం.డి. రాజ్ మహ్మద్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలపై ప్రసంగించారు. వ్యక్తిత్వ వికాసంకుటుంబ నేపథ్యం నుంచే ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇది మానసికంగా మరియు వృత్తిపరంగా ఎదగడానికి సహాయపడుతుందని, వ్యక్తిత్వ వికాసం ద్వారా ప్రేరణ, సృజనాత్మకత, ఉత్సాహం పెంపొందుతాయని వివరించారు. పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలోని పరిస్థితులను విశ్లేషించి తెలివైన, నమ్మకమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకో వాలని సూచించారు. అలాంటి లక్షణాలు భవిష్యత్లో వారిని విజయవంతులుగా నిలబెడతాయని అన్నారు. అనంతరం డాక్టర్ ఎం.డి.రాజ్ మహ్మద్ను పీఠాధిపతి, అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ చూరేపల్లి రవి కుమార్, అబ్బు గోపాల్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, బుక్బేరర్ సిద్దోజు సునంద, గెస్ట్ లెక్చరర్ డాక్టర్ నోముల రాజు, సిబ్బంది అంజనేయులు, అశోక్, సులోచన, కస్తూరిబాయి, పరిశోధకులు సోనబోయిన సతీష్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ డిమాండ్





- బిజెపి దామెర మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన
- తహసీల్దార్కు వినతి పత్రం

**దామెర, మార్చి 17 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బిజెపి దామెర మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. బీజేపీ దామెర మండల శాఖ అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో 'ఇగ సహించదు తెలంగాణ - సేవ్ తెలంగాణ' పోరు బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన తెలియజేస్తూ దామెర తహసీల్దార్ కు మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం, యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు పెంపు కావడం లేదని, రైతులకు రైతు భరోసా సమయానికి అందకపోవడం, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు అందకపోవడం, పేదలకు గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మం జూరు కావడం లేదని, భూ సమస్యల పరిష్కారం కావడం లేదని, గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొ న్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతులకు రైతు భరోసా సమయానికి అందించాలని, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు అందించాలని, పేదలకు గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని, భూ సమస్యల పరిష్కారం చేయాలని, గ్రామాల్లో ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొడాల మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి గండు ముఖేష్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, వార్డ్ మెంబర్ వేల్పుల ప్రశాంత్, నాయకులు గువ్వ సాంబయ్య, కన్నె కొమురయ్య, పున్నం వేణు, చందు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టానికి తూట్లు - కేంద్రంపై విమర్శలు







**హసన్పర్తి, మార్చి 17 (ప్రజాజ్యోతి) :** ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిబంధనల పేరిట అడుగడుగునా ఉల్లంఘిస్తూ తూట్లు పొడుస్తోందని దళిత బహుజన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ విమర్శించారు. దేశవ్యాప్తంగా సామాజిక, దళిత, వామపక్ష కార్యకర్తల పోరాట ఫలితంగా ఏర్పడిన ఈ చట్టాన్ని బలహీనపరిచే చర్యలు జరుగుతున్నాయని అన్నారు. మంగళవారం ఉపాధి హామీ పథకాన్ని పాత విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు, మహిళా కూలీలను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో కలిసి స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కొత్త గ్రామ బిల్లును ఉపసంహరించుకోవాలని, పాత విధానంలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కొలతలతో సంబంధం లేకుండా కూలీలకు రోజు వారీగా ఎనిమిది వందల రూపాయలు చెల్లించాలని, పని దినాలను సంవత్సరానికి రెండు వందల రోజులకు పెంచాలని కోరారు. ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం కూలీలు ఐక్యంగా పోరాడి కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు బొర్ర సంపూర్ణ, ప్రజా సంఘాల సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు బౌతు రాధ, జిల్లా నాయకులు దుర్గం వసంత, గోవిందు అనిత ప్రతాప్, అదేపు రమ, గుగులోతు కౌసల్యతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా కూలీలు పాల్గొన్నారు.

# గుండా బ్రహ్మయ్య జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి - ఎస్సై వంశీకృష్ణ





**సంగెం, మార్చి 17 (ప్రజాజ్యోతి) :** మండలంలోని గవిచర్ల గ్రామంలోని గుండా బ్రహ్మయ్య జాతరను ప్రశాంతంగా నిర్వహించుకొవాలని స్థానిక ఎస్సై వంశీకృష్ణ ప్రజాప్రతినిధులకు సూచించారు. సోమవారం రోజున గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ భాషిపాక సదయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ వంశీకృష్ణ హాజరై మాట్లాడుతూ..గుండా బ్రహ్మయ్య జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని అన్నారు. జాతర విజయవంతానికి రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని అన్నారు. ప్రభ బండ్లతో వచ్చేవారు సంయామానం పాటించి గొడవలు జరగకుండా చూసుకోవాలన్నారు. జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎక్కడ ఎలాంటి గొడవలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతర ముగిసే వరకు గ్రామంలో మద్యం, మాంసం విక్రయాలను నిషేధించాలని అన్నారు. అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి సంపత్,వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్, గుండా బ్రహ్మయ్య దేవాలయ కమిటీ చైర్మన్ కొంతం యాదగిరి, మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ధోనికల రమ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన భాజాప శ్రేణులు
- తహశీల్దార్కు వినతి పత్రం అందజేత



**హసన్పర్తి, మార్చి 17 (ప్రజాజ్యోతి) :** గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు హసన్పర్తి తహశీల్దార్ కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం హామీలను విస్మరించిందని విమర్శించారు. అర్హులైన పేదలందరికీ న్యాయం చేయాలని కోరారు.

## పేదల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

బాధిత కుటుంబానికి రూ.2.50 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



**హసన్పర్తి, మార్చి 17 (ప్రజాజ్యోతి) :** హసన్పర్తి మండలంలోని సుదనపల్లె గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.2 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి ని నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ లేఖ ద్వారా హైదరాబాద్లోని నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, భారీ ఖర్చులు అయ్యే ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అప్పుల పాలుకాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే అనుమతి లేఖల ద్వారా ఉచితంగా మెరుగైన వైద్యం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా గుర్రం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, ఆపద్కాలంలో అండగా నిలిచిన శాసనసభ్యుడు కేఆర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

- చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ పోరుబాట
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్



**రాయపర్తి మార్చి 17 ప్రజా జ్యోతి :** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడం విఫలమైనందున బీజేపీ ఆధ్వర్యంలో ఈచేత గాని ప్రభుత్వం పై పోరుబాట పట్టింది అని దీనిలో భాగంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం రాయపర్తి బీజేపీ మండల అధ్యక్షులు నూనె అనిల్ ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ హాజరై మాటాడుతూ మోసపూరిత వాగ్దానాలు,అలవి కానీ హామీలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కారు వాటిని అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. గత రెండున్నర సంవత్సరాలుగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చి విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన యువత కు నిరుద్యోగ భృతి కల్పిస్తూ ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలని దీనికోసం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి ఖాళీగా ఉన్నా ఉద్యోగాలను భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు. అలాగే వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు కొత్త పెన్సన్లు వెంటనే మంజూరి చేయాలని, రైతులకు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, అర్హులైన నిరుపేద లందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని,గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ళను వెంటనే పేదలకు అందించాలని, కళ్యాణలక్ష్మి పథకం క్రింద అర్హులైన వారికి వెంటనే లక్ష రూపాయలు చెక్కు మరియు తులం బంగారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మొన్నటి వరకు ఎన్నిక లలో హామీల వర్షం కురిపించి గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మొదలు పెట్టాలని, రాయపర్తి మండ లంలో పేరుకపోయిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు వడ్లకొండ రవి,గడ్డం నరేంధర్. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎనగందుల శ్రవన్ ఎస్ డి ఇస్మాయిల్ మండల ప్రధాన కార్యదర్శిలు మందపురి రాజు నిమ్మల అనిల్ యువ మోర్చా జిల్లా అధికార ప్రతి నిధి పెండ్యాల గణేష్ బిజెపి మండల ఉపాధ్యక్షులు గట్టికల్లు ఉపసర్పంచ్ చిర నాగరాజు భద్ర నాయక్ గోరంట్ల ప్రభాకర్ మండల కార్యదర్శి కొంగ అశోక్ యువమోర్చ మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గారే అశోక్ మండల నాయకులు బండారు దినేష్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్‌లో బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం

## బీజేపీ దాడికి నిరసనగా కాంగ్రెస్ ఆగ్రహం

మోత్కూరు మార్చి 17 (ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ నివాసంపై బీజేపీ శ్రేణులు దాడి చేయడాన్ని ఖండిస్తూ మోత్కూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టి బొమ్మను



దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన ప్రజాప్రతినిధుల ఇళ్లపై దాడులు చేయడం అత్యంత దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ శ్రేణులు ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న బీజేపీ నాయకత్వాన్ని ప్రజలు తగిన విధంగా తిప్పికొడతారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మోత్కూర్ ప్రధాన వీధుల్లో నినాదాలు చేస్తూ అనంతరం బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అంటూ నినాదాలు చేశారు. అలాగే, ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటిపై దాడి చేసిన బాధ్యులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనతో మోత్కూర్ ప్రాంతంలో రాజకీయ ఉద్రిక్తత నెలకొన్నది. పోలీసులు పరిస్థితిని అదుపులో ఉంచేందుకు తగిన భద్రతా చర్యలు చేపట్టారు.

## పటేల్ గూడెంలో రంజాన్ తోఫా పంపిణీ

ఆలేరు మార్చి 17 ప్రజాజ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని పటేల్ గూడెం



గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా మంగళవారం గ్రామ సర్పంచ్ కుమారస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బయన్న, వార్డు సభ్యులు మహేష్ గ్రామ శాఖ అధ్యక్షులు బంద్రు జాంగిర్, నల్ల సంపత్, సుంకరి విక్రం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ మెటీరియల్ కొరకు అప్లికేషన్

ఆలేరు మార్చి 17 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని సంతోష్ నగర్ కాలనీలో ఫస్ట్ వార్డులో సంతోష్ యూత్ అసోసియేషన్ మేరా యువ భారత్



నల్గొండ వారికి స్పోర్ట్స్ మెటీరియల్ కొరకు అప్లికేషన్ మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి మహేష్ మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రంజిత్, మల్లేష్ ,వంశీ, శుక్రుత్ ,మహమ్మద్, శ్రీకాంత్ ,శివ ,ప్రసాద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యానికి తొలి అడుగు అంగన్వాడీలే

### సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్

మునగాల, మార్చి 17 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని అంగన్‌వాడి-4 లో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, సరైన పోషకాహారం పై అవగాహన కల్పించే ఉద్దేశంతో



" అ న్నప్రాస న " కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామస్థుల సమక్షంలో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మునగాల సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నప్రాసన అనేది శిశువుకు మొదటిసారిగా ఘన ఆహారం అందించే ముఖ్యమైన సంస్కారం. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు శిశువుల ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపై వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, 8వ వార్డు సభ్యురాలు గండు కోకిల, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తల్లులకు శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ

## సర్కార్ – విబీ-జీ రామ్ జీ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలి

## గ్రామీణ పేదల ఉపాధి హక్కును కాపాడాలి: బొల్లు యాదగిరి

మోత్కూరు మార్చి 17 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్



మండలం దత్తప్పగూడెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వలసలను అరికట్టి, స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో వామపక్షాల పోరాటాల ఫలితంగా 2005లో యూపీఏ ప్రభుత్వ కాలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమల్లోకి వచ్చిందని గుర్తుచేశారు. ఈ చట్టం ద్వారా గ్రామీణ పేదలకు సంవత్సరానికి 100 రోజుల ఉపాధి హక్కును కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. అయితే 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ చట్టాన్ని క్రమంగా బలహీనపరుస్తూ, నిధులను తగ్గించడం మాత్రమే కాకుండా లబ్ధిదారుల సంఖ్యను కూడా తగ్గిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర బలహీన వర్గాలకు ఉపాధి కల్పిస్తున్న ఈ చట్టాన్ని నిర్లక్ష్యం చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న విధానంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రాలు 10 శాతం నిధులు భరిస్తుండగా, కొత్తగా ప్రతిపాదించిన "వికసిత భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్ గారీ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ 2025 (విబీ-జీ రామ్ జీ)" బిల్లులో కేంద్రం వాటాను 60 శాతానికి తగ్గించి, రాష్ట్రాలపై 40 శాతం భారం మోపడం దారుణమని అన్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు ఇది అదనపు భారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మహాత్మాగాంధీ పేరును తొలగించి కొత్త పేరుతో బిల్లును పార్లమెంటులో సరైన చర్చ లేకుండా ఆమోదించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా బిల్లును ఆమోదించడం తగదన్నారు. గ్రామీణ పేదల ఉపాధి హక్కును కాపాడటానికి ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, కూలీలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, వ్యవసాయ కూలీలు కొంపల్లి వసంత, తొంట సుజాత, బాల్క బిక్షం, ముకేర్ల జయమ్మ, వెలుగు నర్సింహా, బొడ్డు ఐలయ్య, వెలుగు శేఖర్, వెలుగు కిషోర్, ఇటికాల ఎల్లమ్మ, ముకేర్ల పద్మ, ముకేర్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం 11 మంది సభ్యులతో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

# మూడో ప్రపంచ యుద్ధం తెచ్చేందుకు ట్రంప్ కుట్రలు

## యుద్ధాన్ని వెంటనే నిలిపి ప్రపంచ శాంతిని కాపాడాలి.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 17(ప్రజాజ్యోతి): ప్రపంచ దేశాలను తన గుప్పిట్లో ఉంచుకునేందుకు అమెరికా అధ్యక్షులు డోనల్డ్ ట్రంప్ మూడో ప్రపంచ యుద్ధానికి కుట్రలు చేస్తున్నాడని యుద్ధాన్ని వెంటనే నిలిపి వేసి ప్రపంచ శాంతిని కాపాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.ఇరాన్ పై అమెరికా యుద్ధంతో పాటు కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి రాఘవాప్లాజా వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఆయిల్ సంస్థలను తన వశం చేసుకునేందుకు ట్రంప్ యుద్ధానికి తెరలేపాడన్నారు.అమెరికా అధ్యక్షులు ట్రంప్ స్వార్థంతో చేసే స్వార్థపూరిత ఆలోచనలను ప్రపంచ దేశాలు ఖండించాలన్నారు.నేడు జరుగుతున్న యుద్ధంలో లక్షలాది మంది మరణిస్తున్నారని ఎంతో మంది చిన్నారులు మరణించడమే కాకుండా క్షతగాత్రులుగా,వికలాంగులుగా మారారని ఆవేదన వ్యక్తం




చేశారు.యుద్ధానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు నిరసన తెలపాల్సిన అవసరముందన్నారు. యుద్ధంపై మన దేశ ప్రధాని మోదీ నోరు మెదపకనే గ్యాస్ ధరలు పెరిగాయన్నారు.తక్షణమే మోదీ నోరు విప్పి ప్రపంచశాంతిని కాపాడాలన్నారు.దేశ వ్యాప్తంగా సీపీఐ నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సూర్యాపేటలో యుద్ధానికి వ్యతిరేకంగా పెంచిన ధరలకు నిరసనగా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోసిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు,సిపిఐ నాయకులు రేగటి లింగయ్య,ఎండి పాషా,పొదిల వెంకటమ్మ,దేశ గాని హేమలత,ఐతరాజు లింగయ్య,అయితగాని కామేష్,రెడీ మల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయ కిట్లు, భూసార కార్డుల పంపిణీ

## రసాయన రహిత సాగుతోనే ఆరోగ్యవంతమైన సమాజం

## 125 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్ల అందజేత

కోదాడ రూరల్, మార్చి 17 ( ప్రజాజ్యోతి ): మండల పరిధిలోని చిమిర్యాల క్లస్టర్ రైతు వేదికలో బుధవారం ప్రకృతి



వ్యవసాయంపై అవగాహన సదస్సు మరియు సాగు పరికరాల పంపిణీ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగంగా ఈ ప్రాంతంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న 125 మంది రైతులను ఎంపిక చేసి, వారికి ప్రత్యేక సాగు కిట్లు మరియు సాయిల్ హెల్త్ కార్డులను (భూసార పరీక్ష పత్రాలు) అధికారులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సహాయ వ్యవసాయ సంచాలకులు పి. ప్రశాంతి మాట్లాడుతూ, అధిక దిగుబడుల పేరుతో విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల భూమి నిస్సారమవడమే కాకుండా, పండించిన ఆహారం విషతుల్యమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ద్వారా రైతులకు శిక్షణ, ప్రోత్సాహకాలను అందిస్తున్నాయని, రైతులందరూ సహజ సిద్ధమైన జీవామృతం, ఘన జీవామృతం వంటి పద్ధతుల ద్వారా సాగు చేయాలని కోరారు. ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా, భూమిలో సేంద్రియ కర్బనం పెరుగుతుందని వివరించారు.



మండల వ్యవసాయ అధికారి పి. రజనీ మాట్లాడుతూ, ప్రతి రైతు తన పొలంలోని పోషకాల స్థాయిని తెలుసుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. సాయిల్ హెల్త్ కార్డుల ద్వారా భూమిలో ఏయే పోషకాలు ఎంత మేరకు ఉన్నాయో స్పష్టంగా తెలుస్తుందని, తద్వారా అనవసరంగా ఎరువులు వాడకుండా, కేవలం అవసరమైన మోతాదులోనే వాడి సాగు ఖర్చును గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఈ కార్డులు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో చిమిర్యాల గ్రామ సర్పంచ్ కొత్త గురవయ్య, నల్లబండ గూడెం సర్పంచ్ అల్లకని భవానీ సరబేశ్వర రావు, మంగలితండ సర్పంచ్ ధరావత్ బాబ్జీ, వ్యవసాయ విస్తరణ అధికారులు మహేష్, సల్మా తో పాటు క్లస్టర్ పరిధిలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంపిణీ చేసిన కిట్లలో ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన ప్రాథమిక సామగ్రిని అందజేశారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

ఆలేరు మార్చి 17 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెం రైతు వేదిక లో మంతపురి గ్రామ రైతులకు జాతీయ ప్రకృతి వ్యవసాయ






మిషన్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని తమ ఇంటి వరకు ఆహార ఉత్పత్తులని ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించాలని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను తినడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లు అందించారు.ఈ కార్యక్రమంలో సిరికల్చర్ అధికారి రాజా నరేందర్ , గ్రామ సర్పంచ్ సతీష్ రెడ్డి, ఉపసర్పంచ్ స్వామి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల ఎంపిక ప్రారంభం

ఆలేరు మార్చి 17 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని క్రీడా పాఠశాలల ఎంపికలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఫిదా ఎంపికలను మండల విద్యాశాఖ అధికారి ఎర్ర లక్ష్మి ప్రారంభించి



అనంతరం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రీడా పాఠశాలలో ప్రవేశం పొంది జాతీయస్థాయి క్రీడలుగా తయారు కావాలని కోరారు. మండలం నుండి 42 మంది బాల బాలికలు ఎంపిక లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంజుల, వ్యాయామ ఉపాధ్యాయులు ఘడ సంతల మధుసూదన్, జోసఫ్ కవిత ,వసంతకుమారి ,నాగలక్ష్మి ,నాగయ్య, చిట్టిబాబు, తిరుపతిరెడ్డి, దశమంత రెడ్డి ,సుదర్శన్ ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిష్టయ్య ను పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి

ఆలేరు మార్చి 17 ప్రజా జ్యోతి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలేరు



వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి మంగళవారం పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సిలువేరు బాలరాజు, విట్టల్ నాయక్, గ్రామ సర్పంచ్ మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.'

## అనారోగ్యంతో ప్రజాజ్యోతి రిపోర్టర్ గొల్ల నరేష్ మృతి...

అనంతగిరి మార్చి 17 ప్రజాజ్యోతి: మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన అనంతగిరి మండల ప్రజా జ్యోతి విలేకరి గొళ్ళ నరేష్ (40) తెల్లవారు జామున మృతి చెందారు.దీర్ఘకాలంగా విలేకరిగా పనిచేస్తున్న ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో



బాధపడుతున్నారు.అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో బుధవారం ఉదయం సుమారు5 గంటలకు మృతి చెందినట్లు ఆయన కుటుంబీకులు తెలిపారు.విషయం తెలుసుకున్న వివిధ పార్టీలకు చెందిన నాయకులతో పాటు పలువురు రిపోర్టర్లు నరేష్ మృత దేహానికి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన నరేష్ పేదల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారన్నారు.బుదవారం మధ్యాహ్నం అమీనాబాద్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

# ఆర్ఎంఎస్ఏ పథకం "ఆశలు" అర్ధాంతరంగా ఆగిపోయిన పాఠశాల భవనం





- విద్యార్థుల భవిష్యత్తు సంక్షోభంలో అధికారులు మౌనంలో!
- సంవత్సరాలుగా నిలిచిపోయిన నిర్మాణం
- తాత్కాలిక గదుల్లోనే విద్యాభ్యాసం
- భద్రతాపరమైన ప్రమాదంగా మారిన అసంపూర్తి భవనం

**మెండోరా:మార్చి /17 (ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (ఆర్ఎంఎస్ఏ) పథకం ఇక్కడ ఆశలు నెరవేర్చకుండా నిలిచిపోయింది. మెండోరా మండలంలో నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనం అర్ధాంతరంగా ఆగిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంవత్సరాలుగా పనులు నిలిచిపోవడంతో ఈ భవనం నిరుపయోగంగా మారి గ్రామస్తుల్లో ఆందోళన పెరిగింది.

**లక్ష్యం ఉన్నా... అమలులో వైఫల్యం**

2009లో ప్రారంభమైన ఆర్ఎంఎస్ఏ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ద్వితీయ స్థాయి విద్యను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే అమలులో లోపాలు, నిధుల కొరత, పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వంటి కారణాలతో అనేక ప్రాంతాల్లో ఈ పథకం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. మెండోరాలో నిర్మాణం ఆగిపోవడం కూడా ఇదే పరిస్థితికి ఉదాహరణగా నిలుస్తోంది.

**అసంపూర్తి భవనం.. పాడుబడిన నిర్మాణం**

భారీ ఆశల మధ్య ప్రారంభమైన పాఠశాల భవనం కొంతవరకు నిర్మాణం పూర్తయ్యాక పనులు అకస్మాత్తుగా నిలిచిపోయాయి. ప్రస్తుతం కేవలం మొదటి భాగం పైకప్పు వరకు మాత్రమే నిర్మాణం ఉండి, మిగతా భాగం అసంపూర్తిగా ఉంది. ఉపయోగించలేని ఈ భవనం రోజురోజుకీ పాడుబడుతూ ప్రమాదకరంగా మారుతోంది.

**ప్రస్తుత గదుల్లోనే పాఠాలు**

భవన నిర్మాణం లేకపోవడంతో విద్యార్థులు ఉన్న గదుల్లోనే చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సరైన తరగతి గదులు, మౌలిక వసతులు లేకపోవడంతో విద్యాభ్యాసం నాణ్యత తగ్గుతోంది. వేసవిలో వేడి, వర్షాకాలంలో ఇబ్బందులు విద్యార్థులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.

**పరీక్షల కేంద్రం.. కానీ వసతుల లోపం**

మెండోరా మండలంలోని బుస్సాపూర్, సావెల్, వెల్గటూర్, కేజీబీవీ మెండోరా, జెడ్పీహెచ్ఎస్ మెండోరా వంటి పాఠశాలలకు ఈ కేంద్రం ముఖ్యమైనది. ముఖ్యంగా పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఈ పాఠశాల కేంద్రంగా ఉండటంతో, భవనం అసంపూర్తిగా ఉండటం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది.

**భద్రతా ముప్పుగా మారిన నిర్మాణం**

అసంపూర్తిగా ఉన్న భవనం ఎప్పుడైనా ప్రమాదానికి దారితీసే అవకాశముందని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

"పిల్లలు సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు" అని గ్రామస్తులు తెలిపారు.

"ఈ భవనం ఎప్పుడైనా ప్రమాదం కలిగించవచ్చు" అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

**దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి**

ఆర్ఎంఎస్ఏ పథకం కింద దేశంలోని పలు రాష్ట్రాల్లో కూడా ఇలాంటి సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. నిధుల కొరత, పనుల ఆలస్యం కారణంగా పాఠశాల భవనాలు పూర్తి కాకపోవడం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

**తక్షణ చర్యలు తీసుకోవాలి – గ్రామస్తుల డిమాండ్**

పాఠశాల భవనం నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి పనులు పునఃప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### ఉగాది నుంచి ప్రతి ఇంటిపై
## కాషాయ జెండా ఉండాలి: బీజేపీ





**దర్పల్లి:/మార్చి 18(ప్రజా జ్యోతి)** ధర్పల్లి మండల కేంద్రంలో ఉగాది నాటి నుండి ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఎగరాలని సంకల్పంతో ధర్పల్లి హనుమాన్ మందిర్ వద్ద ఉదయం6 గంటల నుంచి 10 గంటల వరకు కాషాయ జెండా పంపిణీ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి ధర్పల్లి మండలం అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, యువమోర్చా అధ్యక్షుడు దోర్నాల రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు హిందువైనా ప్రతి ఒక్కరూ చాలా తీసుకెళ్లండి ఇంటిపై ఎగిరేయుండి హిందువుగా జీవించు హిందూవు గా మరణించు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జీర్ర మైపాల్ యాదవ్, దోర్నాల రాజశేఖర్, చిలుక మహేష్, తెడ్డు శంకర్, గొల్ల మల్లయ్య, చిలుక నరేష్, వివేక్, చంద్రమౌళి, మనోజ్, అచ్యుత్ రాజ్, నితిన్, ధనుంజయ్, భారత్, రోహిత్,దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చకాయ కొనేటప్పుడు ఈ పొరపాట్లు చేయొద్దు!

– వేసవిలో చల్లని ఆరోగ్య రహస్యాలు





**నిజామాబాద్ రూరల్: మార్చ్, 17 (ప్రజా జ్యోతి )**వేసవి కాలం వచ్చిందంటే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది చల్లని, తియ్యటి పండు -- పుచ్చకాయ. నీటి శాతం అధికంగా ఉండే ఈ పండు శరీరాన్ని చల్లగా ఉంచడమే కాకుండా డీహైడ్రేషన్ నుంచి కాపాడుతుంది. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే పుచ్చకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.అయితే మార్కెట్‌కి వెళ్లినప్పుడు ఏ పుచ్చకాయ తియ్యగా ఉంటుంది, ఏది పాడైందో గుర్తించడం చాలా మందికి కష్టంగా మారుతుంది. బయటకు ఎర్రగా కనిపించినా కోసిన తర్వాత తెల్లగా ఉంటే డబ్బులు వృథా అవుతాయి. అందుకే పుచ్చకాయ కొనేటప్పుడు ఈ చిట్కాలను తప్పక గమనించండి.మెరుపు చూసి మోసపోవద్దుచాలామంది మెరిసే పండును తాజా అని భావిస్తారు. కానీ పుచ్చకాయ విషయంలో ఇది తప్పు. బాగా పండిన పుచ్చకాయపై మెరుపు తక్కువగా ఉంటుంది. ఎక్కువగా మెరుస్తే అది ఇంకా పచ్చిగా ఉండే అవకాశముంది.ఫీల్డ్ స్పాట్‌ను గమనించండి పుచ్చకాయ నేలపై పడి ఉన్న భాగాన్ని 'ఫీల్డ్ స్పాట్' అంటారు. అది గాఢమైన పసుపు లేదా నారింజ రంగులో ఉంటే పండు బాగా పండిందని అర్థం. తెల్లగా ఉంటే ఇంకా పండలేదు.ఆకారం కూడా ముఖ్యం పొడవుగా ఉన్న పుచ్చకాయల్లో నీటి శాతం ఎక్కువగా ఉండి తీపి తక్కువగా ఉంటుంది. గుండ్రంగా ఉన్న పుచ్చకాయలు సాధారణంగా ఎక్కువ తియ్యగా ఉంటాయి. కాబట్టి తీపి కోరుకునేవారు గుండ్రటి పండును ఎంచుకోవడం మంచిది.బరువు చూసి ఎంచుకోండి ఒకే పరిమాణంలో ఉన్న రెండు పండ్లలో ఏది ఎక్కువ బరువుగా ఉంటే దాన్ని తీసుకోండి. బరువు ఎక్కువగా ఉండటం అంటే అందులో రసం సమృద్ధిగా ఉందని అర్థం.గీతలు ఉన్న పండును వదలొద్దుపుచ్చకాయపై గోధుమరంగు నెట్‌లాంటి గీతలు ఉంటే అవి మంచి లక్షణం. ఈ గీతలు ఎక్కువగా ఉంటే పండు అంత తియ్యగా ఉండే అవకాశం ఉంది.కాడను గమనించండిపుచ్చకాయ కాడ పచ్చగా ఉంటే అది ముందే కోసిన పండు. కాడ పూర్తిగా ఎండిపోయి ఉంటే చెట్టు మీద సహజంగా పండిందని అర్థం -- ఇలాంటి పండ్లు రుచిగా ఉంటాయి.ముగింపుచిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటేనే మంచి, తియ్యటి పుచ్చకాయను ఎంపిక చేసుకోవచ్చు. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పుచ్చకాయను మీ ఆహారంలో తప్పక చేర్చండి. సరైన పండు ఎంచుకుంటే చల్లదనం, రుచి రెండూ మీ సొంతం అవుతాయి.

# ఎల్ఓసి అందజేత



**కమ్మర్‌పల్లి మార్చ్ 17, ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ గ్రామానికి చెందిన ముండ్ల సరిత ఎస్ ఎల్ ఇ అనే ఆటో ఇమ్యూన్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స ఖర్చులు అధికంగా ఉండటంతో కుటుంబ సభ్యులు మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ని కలిసి తమ పరిస్థితిని వివరించారు.దీనిపై స్పందించిన ప్రశాంత్ రెడ్డి గారు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 2 లక్షలఎల్ ఓ సి మంజూరు చేయించారు. ఈ ఆర్థిక సహాయం అందించినందుకు సరిత కుటుంబ సభ్యులు ప్రశాంత్ రెడ్డి అన్నగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ యువతకు స్వయం ఉపాధి అవకాశం

– ఆన్‌లైన్ దరఖాస్తులకు కలెక్టర్ పిలుపు



**మెండోరా: మార్చ్/ 17 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళిక 2025–26లో భాగంగా స్వయం ఉపాధి పథకాలను వినియోగించుకునేందుకు షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అవకాశం కల్పించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.ఒక రేషన్ కార్డు నుంచి ఒకరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని అధికారులు తెలిపారు. వ్యవసాయేతర పథకాల కోసం జూలై 1, 2025 నాటికి 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగినవారు అర్హులు కాగా, వ్యవసాయ పథకాల కోసం 21 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి. శిక్షణ పథకాల కోసం 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించరాదు. బ్యాంకు సమ్మతి తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.ఈ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా బ్యాంక్ అనుసంధానంతో పలు ఆర్థిక సహాయ పథకాలు అందుబాటులో ఉన్నాయి. రవాణా రంగంలో ఈవీ టూ వీలర్లు, త్రీ వీలర్లు అందించగా, వ్యవసాయ రంగంలో సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ పథకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈవీ వాహనాల పథకంలో గిగ్ కార్మికులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. జొమాటో, స్విగ్గీ, రాపిడో, ఊబర్ వంటి సంస్థల్లో పని చేస్తున్నవారు సంబంధిత ధృవీకరణ పత్రాలు సమర్పించాలి.

**అవసరమైన పత్రాలు:**

ఆధార్ కార్డు
రేషన్ కార్డు / ఫుడ్ సెక్యూరిటీ కార్డు
కుల ధృవీకరణ పత్రం
ఆదాయ ధృవీకరణ పత్రం (మీసేవ ద్వారా)
డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా పథకాలకు)
పట్టాదార్ పాస్‌బుక్ (సోలార్ పంప్ కోసం -- కనీసం 2 ఎకరాలు)
బోర్‌వెల్ ఉ నీటి లభ్యతపై గ్రామ కార్యదర్శి ధృవీకరణ
సదరం సర్టిఫికెట్ (దివ్యాంగులకు)
పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు

గత 5 సంవత్సరాల్లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధి పొందిన వారు అనర్హులని పేర్కొన్నారు.

**దరఖాస్తు విధానం:**

అర్హత గల అభ్యర్థులు మార్చి 17 నుంచి 24, 2026 వరకు (టీజీఓబీఎంఎంఎస్. సిజిజి.జీఓవి.ఇన్) ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అనంతరం దరఖాస్తు ప్రింట్ తీసుకొని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం (1వ అంతస్తు, రూమ్ నం.102)లో సమర్పించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల ఎస్సీ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో లక్ష్మణ్ సూచించారు.

### హనుమాన్ జయంతి రోజున
# సెలవు దినంగా ప్రకటించాలి

– అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో వినతి



**బాన్సువాడ ఆర్ సి మార్చి 17 (ప్రజా జ్యోతి):** హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు దినం ప్రకటించాలని కోరుతూ మంగళవారం అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి బాన్సువాడ విభాగం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవో అధికారిని వసంతకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అన్ని గ్రామాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రజలందరూ కలిసి జరుపుకునే అతిపెద్ద హిందువుల పండుగ హనుమాన్ జయంతి అని అలాంటి పండుగకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని అధికారికంగా రాష్ట్ర వ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో వసంత సానుకూలంగా స్పందిస్తూ వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపుతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి బాన్సువాడ విభాగం గురుస్వాములు అంబిలిపూర్ రాజు స్వామి,పాలకుర్తి దత్తు స్వామి, తేలి మహేష్ కుమార్ స్వామి, కల్లేటి వెంకటరమణ స్వామి, దాసరి సతీష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 17,బిక్కనూరు (ప్రజా జ్యోతి)** భిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవీందర్ ఆకస్మికంగా తనిఖీ చేశాడు. ఈ తనిఖీల్లో భాగంగా ఆసుపత్రి లోని ల్యాబ్, ఫార్మసీ, ల్యాబ్ వార్డు, అమ్మ ఒడి నిర్వహిస్తున్న విధానాన్ని, ఆసుపత్రి పరిసరాలను, ఆస్పత్రిలోని ప్రతి గదిని తిరిగి పరిశీలించి సిబ్బందికి తగు సూచనలను చేశాడు. ఆస్పత్రి లోని సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపాడు. అనంతరం ఆస్పత్రిలోని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును రికార్డులను పరిశీలించి, సిబ్బందికి అన్ని కార్యక్రమాలను 100% పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించాడు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి దివ్య, వైద్య విస్తరణాధికారి వెంకటరమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# కమ్మర్‌పల్లిలో వైద్య శిబిరం

– పాల్గొన్న జిల్లా వైద్య అధికారి రాజ శ్రీ



**కమ్మర్‌పల్లి మార్చ్ 17,ప్రజా జ్యోతి** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కమ్మర్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం రోజున జిల్లా కేంద్రం నుంచి వచ్చిన ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్లు క్యాంపు నిర్వహించి 150రోగాలకు .వైద్య పరీక్షలు చేశారు. జిల్లా వైద్య అధికారి రాజ శ్రీ, డిప్యూటీ జిల్లా వైద్య అధికారి రమేష్ హాజరు య్యారు.ఈ డాక్టర్ల బృందంలో స్త్రీల వైద్యులు, ఆర్థోపెడిక్, డాక్టర్ డెంటల్, డాక్టర్ ఫిజీషియన్, డాక్టర్ కంటి,డాక్టరు చిన్న పిల్లలవచ్చినట్లుకమ్మర్ పల్లి వైద్య అధికారి నర్సింహా స్వామి తెలిపారు.అనారోగ్య సమస్యలు ఉన్నవారు రిజిస్ట్రేషన్ చేయించుకుని బిపి చెక్ చేయించుకుని వివిధ రకాల డాక్టర్లతో చెక్ అప్ చేయించుకొని తగిన రక్త పరీక్షలు చేయించుకోవడం జరిగిందని డాక్టర్లు సూచించిన మేరకు తగిన మందులు తీసుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో స్థానిక కమ్మర్పల్లి సర్పంచ్ శ్రీమతి కొత్తపల్లి హారి క,ఉప సర్పంచ్ అశోక్, నాగపూర్ సర్పంచ్ అశోక్, వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెం నర్సయ్య, డాక్టర్ హసీనా సిహెచ్ఓ రమణ హెచ్ఈఓ మహేందర్ ఆకుల మారుతి సూపర్వైజర్ బుచ్చమ్మ సూపర్వైజర్ శరత్ స్టాఫ్ నర్సులు దేవేందర్ అనిత ల్యాబ్ టెక్నీషియన్ ఐకెపి సీసీ గంగా లలిత,సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ పాపయ్య పాల్గొన్నారు.



## సీసీరోడ్డు పనులు ప్రారంభం





**కమ్మర్ పల్లి మార్చ్ 17,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం నర్సాపూర్ గ్రామంలోఎన్ అర్ఈ జి ఎస్ క్రింద మంజూరు అయిన 10 లక్షల సీ సీ రోడ్ పనులు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకెట రవి ప్రారంభిచారు ఈ సందర్భంగా గ్రామస్థులు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్కకి నియోజకవర్గ ఇంచార్జ్ సునీల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# గ్రామాభివృద్ధిలో అందరి సహకారం అవసరం

– ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడాల సర్పంచ్ ఎడ్ల పోచయ్య



**ములుగు,మార్చి 17 (ప్రజా జ్యోతి)** గ్రామాభివృద్ధిలో గ్రామ ప్రజల సహకారం ఉంటేనే గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడం సాధ్యమవుతుందని ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడాల సర్పంచ్ ఎడ్ల పోచయ్య పేర్కొన్నారు.గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా విద్యుత్ దీపాలు వెలగకపోగా వాటిని సరిచేద్దామన్న ఆలోచన రాకపోవడం దురదృష్టకరమని గ్రామం చిమ్మ చీకట్లో ఉండడం వల్ల ఎన్నో అనర్థాలకు దారితీస్తుందని ముఖ్యంగా దోపిడి దొంగలకు, గంజాయి, డ్రగ్స్ ముఠాలకు అవకాశం ఇచ్చిన వాళ్ళం అవుతామని, దీనివల్ల గ్రామంలోని యువత తప్పుదారి పడతారని, దీన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే గ్రామంలోని విద్యుత్ దీపాలను వెలిగించడంలో సర్పంచ్గా నా బాధ్యతలను నిర్వర్తిస్తున్నట్లు, ఈ వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి సుమారు రెండున్నర లక్షల రూపాయలు వెచ్చించి మంగళవారం ఏర్పాటు చేస్తుండగా క్షేత్రస్థాయిలో పనులను సర్పంచ్ ఎడ్ల పోచయ్య పరిశీలించారు .గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరిస్తే అన్ని పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేసి అభివృద్ధి చేస్తానని అభివృద్ధి చేయడానికి పార్టీలతో అవసరం లేదని అందరం కలిసి మెలిసి చేసుకుంటే సాధించలేనిది ఏమీ లేదని,ఇందుకోసం మీ అందరి సహకారం అవసరమని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణ,వార్డు సభ్యులు, రంగయ్య స్వామి, గ్రామస్తులు నవీన్, నాగరాజు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఏలిపాడ్ కోసం తాటి చెట్లు నరకడం సరికాదు

– తాటి చెట్ల నరికివేతను విరమించుకోవాలి – మండల బిఆర్ఎస్ అధ్యక్షులు లింగం గౌడ్ డిమాండ్





**నంగునూరు,మార్చి17(ప్రజా జ్యోతి):–** సీఎం రేవంత్ రెడ్డి రాక సందర్భంగా గీత కార్మికులకు ఉపాధినిచ్చే తాటి చెట్లను తొలగించడం కార్మికుల పొట్ట కొట్టడమేనని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, నంగునూరు సహకార సంఘం మాజీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ అన్నారు. నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ని సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 22న ప్రారంభిస్తున్న సందర్భంగా ఫ్యాక్టరీ చుట్టుపక్కల ఉన్న తాటి చెట్లను కొట్టి గీతా కార్మికుల పొట్ట కొట్టడం సబబు కాదని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నర్మెట గీతా కార్మికులతో కలిసి తాటి చెట్ల తొలగింపును అడ్డుకొని మాట్లాడారు. గ్రామంలో ఫ్యాక్టరీ ఏర్పాటయితే దాని చుట్టుపక్కల ఉన్న తాటి చెట్లతో గీతా కార్మికులకు ఎంతో ఉపాధి లభిస్తుందని ఆశించారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి హెలిప్యాడ్ దిగేందుకు గీతా కార్మికులకు ఉపాధి నిచ్చే తాటి చెట్లను కొట్టేందుకు అధికారులు ఏర్పాటు చేయడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వ పాలనలో గీత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు గ్రామ గ్రామాన తాటి ఈత మొక్కలు నాటి ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడ కూడా ఒక ఈత మొక్క కానీ తాటి మొక్క గాని నాటిన పాపాన పోలేదని మండిపడ్డారు. సీఎం హెలిప్యాడ్ దిగేందుకు అనువైన ప్రాంతం ఫ్యాక్టరీ ఎముక భాగంలో ఉన్నప్పటికీ ఫ్యాక్టరీ పక్కనే ఉన్న రైతు పొలాలలోని తాటి చెట్లను తొలగించాలని అధికారులు ప్రయత్నాలు చేయడం తగదు అన్నారు. గ్రామంలో సుమారుగా 60 మంది గీతా కార్మికులు కులవృత్తి అయిన తాటి చెట్లపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు తాటి చెట్ల తొలగింపు చర్యను మానుకొని వేరే ప్రాంతంలో హెలిపాడ్ దిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు సహకార సంఘం మాజీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పుప్పాల నారాయణ, ఉపాధ్యక్షులు శ్రీకాంత్,, గీత కార్మిక సహకార సంఘం నాయకులు, యాదగిరిగౌడ్ రాములు గౌడ్, శేఖర్ గౌడ్, సురేష్ గౌడ్, నాయకులు సతీష్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్, చింటూ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అసత్యపు అబద్ధపు ప్రచారాలను నమ్మవద్దు



**నంగునూరు,మార్చి 17(ప్రజా జ్యోతి):–** ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో గత కొన్ని రోజుల క్రితం విలేకరుల తో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వడ్ల కొనుగోలు విషయం గురించి మాట్లాడని దానికోసం బి ఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలు వక్రీకరించి వివిధ సోషల్ మీడియా మాధ్యమాలలో అసత్యపు అబద్ధపు ప్రచారాలను చేస్తున్నారని వాటిని నమ్మవద్దని నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రంగు అశోక్ గౌడ్ అన్నారు సందర్భంగా మంగళవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ .పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎన్ని లక్షల మెట్రిక్ టన్నుల వడ్లనైన కొనుగోలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది. అయినా కూడా బిఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలు రైతులను ఆగం చేస్తూ, ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ సోషల్ మీడియా మద్యమాల్లో ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# ముస్లింలకు" రంజాన్ తోఫా" అందజేత

– కులమతాలకు అతీతంగా జరుపుకునేది రంజాన్ పండుగ

– కఠిన దీక్ష చేసే మాసం రంజాన్ మాసం – దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగర రవి








**దుబ్బాక మార్చి 17 (ప్రజా జ్యోతి)** నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్ష చేసే నెల రంజాన్ మాసం నెల ఆని, అలాంటి పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు ఒక పూట భోజనం చేస్తూ నిబద్ధతతో కలిగి ఉండడం ఎంతో గొప్పదని దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి అన్నారు. మంగళవారం రోజున రంజాన్ పండుగ ను పురస్కరించుకొని బల్వంత పూర్ గ్రామంలో ముస్లిం సోదరులకు" రంజాన్ తోఫా " నిత్యవసర సరుకులను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కులమతాలకతీతంగా జరుపుకునేది రంజాన్ పండుగని వారు పేర్కొన్నారు. ఆత్మీయత సహకారం , దాతృత్వానికి ప్రతీక రంజాన్ మాసం అలాంటి మాసంలో ముస్లిం సోదరులు నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేయడం ఎంత హర్షించదగ్గ విషయం అన్నారు. తన వంతు సహకారంగా నిరుపేద ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను పురస్కరించుకొని రంజాన్ తోఫా ను అందజేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అంతేకాకుండా ప్రతి వర్గానికి కూడా తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం ముస్లిం సోదరులు మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగర రవి జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాసు లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొడు స్వామి, మహమ్మద్ నజీర్, వార్డ్ మెంబర్ షాదుల్, భాను, స్వామి, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మద్యపానంతో వీధిన పడుతున్న కుటుంబాలు

– ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలిద్దాం – పలు తీర్మానాలు చేసిన గ్రామపంచాయతీ



**కొండపాక మార్చి 17 (ప్రజా జ్యోతి):–** మద్యపానానికి బానిసలైన యువత భవిష్యత్తును బూడిద పాలు చేసుకోవడంతో పాటు కుటుంబాలు అల్లకల్లోలంగా మారుతున్నాయని ఆ గ్రామం లోని ప్రజలంతా ఏకమయ్యారు. మద్యపానాన్ని నిషేధిస్తామని తీర్మానం చేశారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలిద్దామని మరో తీర్మానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామపంచాయతీ. మంగళవారం గ్రామ సర్పంచ్ కొయ్యడ వెంకటేశం ఆధ్వర్యంలో మహిళా గ్రామ సభలో గ్రామ అభివృద్ధి కోసం చేపట్టిన పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రధానంగా గ్రామంలో మద్యం అమ్మడం కొనడం తాగడం, బెల్ట్ షాపులు నిర్వహించడం ఇలాంటివి పూర్తిగా నిషేదిద్దామని తీర్మానం చేశారు. అలాగే ప్లాస్టిక్ వాడకం పై అనర్థాలను గ్రామస్తులకు అవగాహన కల్పించి వాటికి బదులుగా ప్రత్యామ్నాయ మార్గాలను వాడాలని నిర్ణయించారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిద్దామని తీర్మానం చేశారు. అలాగే నీటి పొదుపు, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ ప్రేమలత మహేందర్, పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వరా

– మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



**తొగుట, మార్చి 17(ప్రజాజ్యోతి):** తీవ్రమైన గాలి దుమారం మూలంగా పంటచేలు నేలకొరిగి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో సోమవారం రాత్రి వడగాలుల మూలంగా రైతులకు నష్టం వాటిల్లిందని గ్రామానికి చెందిన మక్కల శ్రీనివాస్ మొక్కజొన్న పంట చేలును పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించామన్నారు. పెద్ద ఎత్తున గాలి వీయడంతో చేతికి వచ్చిన మొక్కజొన్న చేలు నేలకు ఒరిగిందని, అలాగే మామిడి కాయలు నేలకు రాలడంతో తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. గత 15 రోజుల క్రితం కూడా గాలి దుమారం మూలంగా మొక్కజొన్న, పొద్దు తిరుగుడు పంట చేలు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రుణమాఫీ అసంపూర్తిగా అమలు చేసిన ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వడం లేదన్నారు. రైతులపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకొని పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని, రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు బండారు స్వామి గౌడ్, పులిగారి శివయ్య, ఎర్రోల్ల చంద్రం, జహంగీర్, ఎంగలి నరేందర్, నర్సింహా రెడ్డి, సుతారి రాంబాబు, బెజ్జనమైన నవీన్ తదితరులున్నారు.

## యూత్ నేషనల్స్‌కు
# సిద్దిపేట అకాడమీ విద్యార్థినులు

– హర్షం వ్యక్తం చేస్తున్న క్రీడాభిమానులు



**సిద్దిపేట, మార్చి 17(ప్రజాజ్యోతి):–** వాలీబాల్ యూత్ నేషనల్ పోటీలకు సిద్దిపేట క్రీడాకారులుఎంపికయ్యారు. ఒడిశా రాష్ట్రంలో ఈ నెల 15 నుండి 20వ తేదీలలో జరగనున్న యూత్ నేషనల్ కి సిద్దిపేట జిల్లా వాలీబాల్ అకాడమీకి చెందిన విద్యార్థినులు ఎంపికైనట్లు జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నరసయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారిలో పి. యామిని, బి.రిషిత, పి.హాసిని లు ఎంపికైనట్లు ఆయన తెలిపారు విద్యార్థులను నేషనల్ పోటీలకు ఎంపిక అయ్యే విదంగా శిక్షణ అందించిన వీరారెడ్డిని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చైర్పర్సన్ కలెక్టర్ కె. హైమావతి తోపాటు అధికారులు, అనధికారులు, క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహంపై
# అవగాహన కార్యక్రమం: రైతు కిట్ల పంపిణీ





**రాయికోడ్ మార్చి 17 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహంపై అవగాహన కార్యక్రమంతో పాటు రైతులకు కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సారిక మాట్లాడుతూ.. సమగ్ర మరియు సుస్థిర వ్యవసాయం వైపు రైతులను దారితీసేందుకు ప్రకృతి వ్యవసాయం ఎంతో కీలకమని పేర్కొన్నారు.రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, స్థానిక వనరులతో పంటలను పండించే విధానాలపై రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా మట్టిసారాన్ని కాపాడుకోవడంతో పాటు వ్యవసాయ ఖర్చులను తగ్గించుకోవచ్చని,ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. గోమూత్రం, గోమయం వంటి సహజ పదార్థాలతో తయారు చేసే జీవామృతం, ఘనజీవామృతం వంటి ఎరువులు మట్టిలో సూక్ష్మజీవుల వృద్ధికి దోహదం చేసి పంటల పెరుగుదలకు ఉపయోగపడతాయని వివరించారు.అలాగే ఈ విధానం పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదం చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు కిట్లు పంపిణీ చేశారు.కిట్‌లో క్లాత్ బ్యాగ్, ఫీల్డ్ గైడ్, గుర్తింపు కార్డు, క్యాలెండర్, టోపీ, పెన్, చిన్న పాకెట్ డైరీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ కచూరావు, దేవాదయ చైర్మన్ సతీష్ కులకర్ణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్,అల్లాపూర్ గ్రామ సర్పంచ్ చరణ్ కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ కేదార్నాథ్, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంటతో అధిక లాభాలు

– జిల్లాలో 2500 ఎకరాల సాగు లక్ష్యం

– ఆయిల్ పామ్ పంటల సాగు పరిశీలన కోసం 70 బస్సుల్లో రైతులను సిద్ధిపేట జిల్లాకు పంపుతాం

– జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి ) మార్చి 17:** సాంప్రదాయ పంటల కంటే ఆయిల్ ఫామ్ పంటతో నే రైతులకు అధిక లాభాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. మంగళవారం పాపన్నపేట మండలంలోని గాంధారి పల్లి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంటలను జిల్లా ఉద్యానవన శాఖ అధికారులతో పరిశీలించారు. రైతులతో ముచ్చటించారు. వాణిజ్య పంటలపై రైతులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధా నాలు చెప్పారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ ఆయిల్ పామ్ పంట సాగు విధానం, దిగుబడి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పంట పెరుగుదలను పరిశీలించిన కలెక్టర్ రైతులు ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తూ ఆయిల్ పామ్ పంటను సమర్థవంతంగా సాగు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం అందిస్తు న్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని అన్నారు. అలాగే ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించే దిశగా చర్యలు తీసుకోవా లని అధికారులకు సూచించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు కోసం 2,500 ఎకరాలు లక్ష్యంగా పెట్టుకున్నారని, ఇప్పటికే 2000 ఎకరాలు సాగు



అయిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటల సాగు పరిశీలన కోసం ఈనెల 20,21,22 తేదీలలో సిద్దిపేట జిల్లాలోని ఆయిల్ ఫామ్ పంటల సాగు పరిశీలంకోసం 70 బస్సులు ఏర్పాటు చేసి మెదక్ జిల్లా రైతులను పంపుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, వ్యవసాయ ఉద్యానవన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 'రైతు భరోసా' అవకాశం

– 25లోపు దరఖాస్తు చేసుకోవాలి – వ్యవసాయ అధికారిని దీపిక..!



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నూతన పట్టాదారు రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గత ఏడాది కాలం నుండి ఫిబ్రవరి 28 వరకు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు 'రైతు భరోసా' పథకం కింద తమ పేర్లను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దీపిక కోరారు. దీనికి ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, అప్లికేషన్ ఫామ్, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ జత చేసి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా అందజేయాలని సూచించారు. రైతు భరోసా పొందుతున్న రైతులు మళ్లీ బ్యాంకు వివరాలు సమర్పించాల్సిన అవసరం లేదని ఏఓ స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న బ్యాంకు ఖాతాను మార్చుకోవాలని భావించే వారు తప్పనిసరిగా కొత్త బ్యాంకు వివరాలను అందజేయాలని పేర్కొన్నారు. ఈ నెల 25 నాటికి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# తీర్మాన్‌పల్లిలో ఉచిత మెడికల్ క్యాంప్

**సదాశివనగర్, మార్చి 17 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం తీర్మాన్ పల్లి గ్రామంలో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి డాక్టర్ల బృందం చే గ్రామ సర్పంచ్ లాల్ సింగ్. ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో దాదాపుగా ఒక వంద 120 మందికి పైగా బీపీ షుగర్ పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ వారిలో కొంతమందికి కొన్ని రకాల టెస్ట్ స్కానింగ్లు ఆపరేషన్లు ఉన్నాయని తెలిపారు. వారికి ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించి ఉచిత సేవలు చేసి పంపిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారా రమేష్ రెడ్డి. గ్రామ పంచాయతీ కార్యదర్శి డాక్టర్లు,నర్సింగ్ ఫార్మ సిబ్బంది పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన విద్యార్థులకు వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో ప్రవేశాలు



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 17 (ప్రజాజ్యోతి):** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో 2026–27 విద్యాసంవత్సరానికి వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో ప్రవేశాల కోసం షెడ్యూల్ విడుదలైంది. బోయినపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కాయకింగ్, కేనోయింగ్, సెయిలింగ్ వంటి వాటర్ స్పోర్ట్స్‌లో శిక్షణ పొందేందుకు 5వ తరగతిలో 10 మంది బాలికలు, 10 మంది బాలురకు ఇంగ్లీష్ మీడియంలో ప్రవే శాలు కల్పించనున్నారు. ఈ అవకాశానికి ఐటిడిఏ మైదాన ప్రాంతాలకు చెందిన గిరిజన విద్యార్థులు అర్హులు. ఎంపికైన విద్యార్థులకు ఉచిత వసతి, ఆహారం, క్రీడా దుస్తులు, షూస్‌తో పాటు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. ఆసక్తి గల విద్యార్థులు 4వ తరగతి ఉత్తీర్ణులై, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ జిరాక్స్‌తో ఈ నెల 23వ తేదీ లోపు మర్పల్లి, కుల్కచెర్ల ఆశ్రమ పాఠశాల లలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సూచించారు.

## గ్రామసభలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ నవనీత చంద్రశేఖర్



**బషీరాబాద్ మార్చి 17 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం బద్లాపూర్ గ్రామ పంచాయతీలో మంగళవారం సర్పంచ్ నవనీత చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో "వికసిత భారత్ – రోజ్గార్ మరియు ఆజీవికా హామీ మిషన్ (గ్రామీణ)" విబి–రామ్–జికు సంబంధించిన ఆడిట్ కార్యక్రమంనిర్వహించబడింది. ఈ ఆడిట్‌లో పథకం అమలు, పనుల పురోగతి, ఖర్చుల వివరాలు మరియు లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలపై సమగ్రంగా సమీక్ష చేయబడింది. సంబంధిత అధికారులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజల సమక్షంలో ఈ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సర్పంచ్ నవనీత చంద్రశేఖర్ పథకం సక్రమ అమలు కోసం అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మమత గ్రామ ఉపసర్పంచ్ మంజుల, వార్డ్ మెంబర్స్, ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు టీకాలు తప్పనిసరి – గడ్డం అనన్య





**వికారాబాద్ ప్రతినిధి,మార్చి 17(ప్రజా జ్యోతి) :** రైతులు తమ పశువులకు గాలి కుంటు (ఫుట్ ఆండ్ మౌత్ డిసీస్) నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య సూచించారు. తెలంగాణ ప్రభుత్వం పశువైద్య సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డులో గేదెలకు ఉచిత టీకాలు అందించారు. ఈ కార్యక్రమాన్ని పశువైద్య సహాయ సంచాలకులు కె. పూర్ణచందర్ రావు పర్యవేక్షించారు. అధికారులు మాట్లాడుతూ, పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించుకోవడం వల్ల రైతులకు నష్టం తగ్గుతుందని తెలిపారు. గాలి కుంటు వ్యాధి సోకితే జ్వరం రావడంతో పాటు పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. 3 నెలలు పైబడిన గో జాతి, గేదె జాతి పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాలలో కప్ప!

**– కేసారం గ్రామంలో కలకలం – నాణ్యతపై ప్రశ్నల వెల్లువ**




**మోమిన్ పేట్. మార్చ్ 17 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పేట్ మండలం కేసారం గ్రామంలో ఒక షాకింగ్ ఘటన వెలుగు చూసింది. స్థానికంగా కొనుగోలు చేసిన Thirumala Milk పాల ప్యాకెట్‌ను ఓపెన్ చేసి గిన్నెలో పోస్తుండగా, అందులో నుంచి కప్ప ఒక్కసారిగా బయటికి ఎగిరి దూకడంతో మహిళ భయాం దోళనకు గురయ్యింది. ఈ సంఘటనతో ఆమె తీవ్రంగా ఖంగుతిని, వెంటనే పాలను బయట పారబోసింది. ఈ ఘటన గ్రామంలో పెద్ద చర్చకు దారితీసింది. ప్యాకేజింగ్ సమయంలోనే ఇలాంటి లోపాలు ఎలా జరుగుతున్నాయన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వినియోగదారుల ఆరోగ్య భద్రత పట్ల పాల సరఫరా సంస్థలు ఎంత బాధ్యతగా వ్యవహరిస్తున్నాయో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్థులు ఈ విషయంపై సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి, వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నాణ్యత నియంత్రణ చర్యలు కట్టుదిట్టం చేయాలని కోరుతున్నారు. ఈ ఘటన వినియోగదారులలో భయాందోళనలకు కారణమవుతుండగా, ఆహార భద్రత ప్రమాణాల అమలు ఎంత కీలకమో మరోసారి గుర్తు చేసింది.

## నీటి కష్టాల్లో ప్రజలకు అండగా సర్పంచ్ ట్యాంకర్లతో దాహార్తి తీర్చిన సర్పంచ్ కిష్టయ్య



**మోమిన్ పేట్. మార్చి 17 (ప్రజా జ్యోతి) :** మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న వేళ, కేసారం గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య చొరవ తీసుకొని ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేసి ప్రజల దాహార్తిని తీర్చారు. కొన్ని రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో మహిళలు, వృద్ధులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించిన సర్పంచ్ వెంటనే స్పందించారు. గ్రామంలోని ప్రతి వాడకు ట్యాంకర్ల ద్వారా నీటిని పంపిణీ చేయిస్తూ ప్రజలకు ఉపశమనం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ కిష్టయ్యను అభినందిస్తూ, అత్యవసర సమయంలో వెంటనే స్పందించి తమ సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల అవసరాలపై ఎప్పటికప్పుడు దృష్టి సారిస్తూ ముందుండి పనిచేస్తున్న సర్పంచ్‌కు గ్రామస్థులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

### తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను

# తక్షణమే అమలు చేయాలి

- తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి డిమాండ్
- హామీలను నెరవేర్చాలంటూ జిహెచ్ఎంసి డిసికి వినతి పత్రం అందజేత




**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి17(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చని హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ కు ఆయన కార్యాలయంలో బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వినతి పత్రం అందచేసిన తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదని ఎద్దేవ చేశారు.యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి,వృద్ధాప్య,వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి,పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదని ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి దాపురించిందని,అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని,భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు పరిష్కారం కాలేదని,ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్,కొండ్రు పురుషోత్తం, నోముల కార్తీక్,రమేష్ బాచిగాళ్ళ, మల్లెల ప్రేమ్, సురేష్ నందగిరి,సురేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### కాంట్రాక్టర్ నిర్లక్ష్యం..!

## రోడ్డుపై రాళ్ల కుప్పలు

**– ఆర్ అండ్ బి అధికారుల మౌనం!**



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 17(ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణంలోని మేకలగండి ప్రాంతంలో గోధుమ గూడ రోడ్డు లో జరుగుతున్న రోడ్డు పనులు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రహదారిపై రాకపోకలు తీవ్రంగా అంతరాయానికి గురవుతున్నాయి. మంగళవారం టిప్పర్ లారీ ద్వారా మట్టి, రాళ్లను తీసుకొచ్చి రోడ్డు పక్కన వేయాల్సి ఉండగా, సగానికి పైగా రోడ్డుపైనే వేయడం జరిగింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా నాగారం నుంచి యాలాల వరకు సుమారుగా 10 గ్రామాల ప్రజలు వికారాబాద్ నుంచి రాకపోకలు సాగిస్తారు. ద్విచక్ర వాహనాలు చిన్న వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది పీక్ అవర్స్ సమయంలో ట్రాఫిక్ నిలిచిపోయి ప్రయాణికులు గంటల తరబడి ఇరుక్కుపోతున్నారు. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆగ్రహానికి దారి తీస్తోంది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పట్టించుకోనితనం కలిసి ప్రజల జీవనాన్ని కష్టతరం చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిని క్లియర్ చేసి, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆవులు ఎద్దులను తరలిస్తున్న వాహనం అదుపు తప్పి బోల్తా

**– గాయాల పాలైన మూగజీవాలు**
**– హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సమీపంలోని యూటర్న్ వద్ద ఘటన**
**– సమయస్ఫూర్తితో వ్యవహరించి మూగజీవాలను గోశాలకు తరలించిన హయత్ నగర్ పోలీసులు**

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి17(ప్రజాజ్యోతి) :** వాహనంలో పశువులను తరలిస్తుండగా వాహనం అదుపు తప్పి బోల్తా పడ్డ సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారుజామున 5:00 గంటల సమయంలో అశోక్ లేలాండ్( టీఎస్ 07 యూకే 4116) వాహనంలో 8 ఎద్దులను, 4 ఆవులను తరలిస్తుండగా విజయవాడ జాతీయ రహదారి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల యూటర్న్ వద్ద వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టింది.ఈ ప్రమాదంలో మూగజీవాలు గాయాల పాలు కావడంతో హయత్ నగర్ పోలీసులు చలించిపోయారు. అప్రమత్తమైన వారు గాయపడిన రెండు ఎద్దులు,ఒక ఆవుతో పాటుగా సురక్షితంగా ఉన్న 3 ఆవులు,6 ఎద్దులను హయత్ నగర్ పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ పర్యవేక్షణలో అబ్దుల్లాపూర్ మెట్టులోని గోషాలకు తరలించినట్లుగా ఆయన తెలిపారు.అశోక్ లేలాండ్ వాహనం డ్రైవర్ పరారీలో ఉన్నాడని పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తామని ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపారు.



### ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, మార్చి 17 (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ఇంద్రానగర్లో పాదయాత్ర నిర్వహించారు .ఇటీవల ముఖ్యమంత్రి కూకట్ పల్లి వచ్చిన సందర్భంలో ఇక్కడ సమస్యలపై స్థాని కులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు రమేష్ బస్తీలో పాదయాత్ర చేపట్టారు. ఇక్కడ డ్రైనేజీ లైన్, త్రాగునీరు, రహదారులు ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. కొత్తగా విద్యుత్ మీటర్లు ఇవ్వడం లేదని స్థానికులు రమేష్ కి విన్నవించారు. డ్రైనేజీ పైప్లైన్ కోసం గతంలోనే అనుమతులు లభించాయని అయితే ఈ పనులను మధ్యలో ఆపివేయడం జరిగిందని వివరించారు. దీనిపై ఆయన స్పందిస్తూ అనుమతులు ఉన్నంతవరకు పనులను వెంటనే పూర్తి చేయాలని రమేష్ అధికారులకు సూచించారు. కాగా ఈబస్తీ తో పాటు ఐడిపిఎల్ కు చెందిన స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి అమ్మి సొమ్ము చేసుకున్నారని స్థానికులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఐపీఎల్ భూములు కబ్జాపై ప్రభుత్వం ఇప్పటికే విచారణ చేపట్టిందన్నారు. విచారణ పూర్తయి నివేదిక రాగానే కబ్జాలో ఎవరున్నా ఎంతటి వారైనా పార్టీలకతీతంగా కబ్జాదారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కబ్జా స్థలాన్ని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధు గౌడ్ ,సోను ,పులి శివ గౌడ్, మధు, నరేందర్, తిరుపతయ్య, సత్యం, శంకర్ గౌడ్, ఏ రాజు, బి రాజు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలను పరిష్కరించడంలో

# ఎల్లప్పుడూ ముందుంటా

**యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్**

**కూకట్ పల్లి, మార్చి 17 (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటారని ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలో రెండు వీధులలో డ్రైనేజీ లైన్ జామ్ అయ్యి సమస్యగా ఉందని కాలనీ ప్రజల సమాచారంతో, శేరిలింగంపల్లి శాసనసభ్యులు పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ, డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆదేశాలమేరకు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కాలనీలో పర్యటించి ఎయిర్ టెక్ యంత్రంతో, వాటర్ వర్క్స్ సిబ్బందితో డ్రైనేజీ లైన్ ను దగ్గరుండి క్లియర్ చేయించి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, ఖాజా, సూపర్వైజర్ శివ, తదితరులు పాల్గొన్నారు.



## మూడు నెలలుగా తవ్విన రోడ్డు...

**దుమ్ముతో ఊపిరాడని గ్రామం! విద్యార్థులపై తీవ్ర ప్రభావం**





**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 17 (ప్రజాజ్యోతి):** ధారూర్ మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో రహదారి పనుల నిర్లక్ష్యం ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టింది. సిసి రోడ్డు నిర్మాణం పేరుతో మూడు నెలల క్రితం తవ్విన రహదారి ఇప్పటికీ పూర్తి చేయకపోవడంతో గ్రామం మొత్తం దుమ్ముతో నిండిపోయింది. వేల సంఖ్యలో భారీ వాహనాలు నడవడంతో ప్రతి రోజు ఎగిసిపడుతున్న దుమ్ము కారణంగా ఇళ్లలోకి, పాఠశాలలలోకి దుమ్ము చేరుతోంది. ముఖ్యంగా చిన్నారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. పలువురు విద్యార్థులు లంగ్స్ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నివసిస్తున్న ప్రజలు శ్వాస సంబంధిత సమస్యలు, అలర్జీలు, జలుబు వంటి అనారోగ్యాలకు గురవుతున్నారు. అయినప్పటికీ కాంట్రాక్టర్ పనులను పూర్తి చేయడంలో ఆసక్తి చూపకపోవడం గమనార్హం. ఈ పరిస్థితిపై స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోవడం గ్రామస్తులలో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. "మా పిల్లల ఆరోగ్యం ప్రమాదంలో ఉంది... అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు" అని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రహదారి పనులను పూర్తి చేసి, గ్రామాన్ని దుమ్ము బాధ నుంచి విముక్తి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇన్స్పెక్టర్ రవిబాబును మర్యాదపూర్వకంగా కలుసుకున్న కమలా నగర్ కమిటీ



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి17(ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కమల నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీ సభ్యులు అధ్యక్షులు గోకుల మదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.రవిబాబును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఇన్స్పెక్టర్ రవిబాబు కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కమలానగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోకుల మదన్ రెడ్డి మాట్లాడుతూ తమ కాలనీలో మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీసులు కఠిన చర్యలు తీసుకొని ఉక్కు పాదం మోపాలని, అందుకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు పోలీసులకు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రవిబాబు మాట్లాడుతూ నూతన కమిటీకి తన తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని,కొత్త కమిటీపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాలనీవాసుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకే పోలీసు శాఖ పనిచేస్తుందని, నూతన కమిటీ సూచనలను తప్పకుండా పరిగణలోకి తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## లేబర్ కార్డు ద్వారా కార్మికులకు అనేక ప్రయోజనాలు

**బిఎంఎస్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల దరఖాస్తుల స్వీకరణ**



**మేడ్చల్, మార్చి 17 (ప్రజాజ్యోతి) :** భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు సంక్షేమ బోర్డు అందజేసే లేబర్ కార్డును కార్మికులు తీసుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని కుత్బుల్లాపూర్ జోన్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు గోపిరెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ పరిధి కేఎల్ఆర్ లోని బిఎంఎస్ కార్యాలయంలో కార్మికుల సంక్షేమ కార్డు దరఖాస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గోపిరెడ్డి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమకార్డు ద్వారా లభించే లాభాలను అవగాహన కల్పించారు. కార్మికుల ఇద్దరు కుమార్తెలు ఉంటే ఒక్కొక్కరి వివాహానికి 30 వేల చొప్పున నగదును అందజేస్తున్నది, వారి కాన్పుకు ఒక్కరికి మరో 30 వేల చొప్పున అందిస్తుంది అన్నారు. ప్రమాదవశాత్తు కార్మికుడు తెలివితే కుటుంబానికి గతంలో 6,00,000 బోర్డు అందించేదని ప్రస్తుతం 10 లక్షలకు పొడిగించిందని చెప్పారు. కార్మికుడు గాయపడితే 4 లక్షల నగదును ఖర్చు నిమిత్తం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమ బోర్డు సంబంధించిన కార్డును కార్మికులు తీసుకోవడం ద్వారా వారి పిల్లలకు స్కాలర్షిప్ లు వంటి మరెన్నో లాభాలు ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. భారతీయ మజ్దూర్ సంఘ చేపట్టిన అనేక ఉద్యమాల ద్వారా 6 లక్షల ప్రయోజనాన్ని 10 లక్షలకు పెంచడం హర్షనీయమన్నారు. పెండింగ్లో ఉన్న కార్మికులకు రావాల్సిన 32 కోట్ల క్లెయిమ్స్‌ను విడుదల అయ్యేలా పని చేశామని చెప్పారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం బిఎంఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి సత్యనారాయణ, సలహాదారుడు శంకర్, మేడ్చల్ అధ్యక్షుడు వి.తిరుపతి రెడ్డి, కార్యదర్శి ఏం భార్గవ్ నాయుడు, ఎం.నరసింహారెడ్డి, కేశవ, వెంకటనారాయణ, రమణయ్య, మనోహర్, ఎస్ కే రసూల్, కృష్ణ రెడ్డి, చేన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

కరీంనగర్ బ్యూరో,మార్చి 17 ( ప్రజాజ్యోతి )
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు.
మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీ మరమ్మతుల సమయంలో వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని




ఆదేశించారు. దీర్ఘకాలిక పనులు జరిగే ప్రదేశాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్యసాయం అందేలా ఆసుపత్రులు సిద్ధంగా ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 'అరైవ్–అలైవ్' పేరిట రోడ్డు భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ప్రమాదకర మలుపులు, సిగ్నలింగ్ వ్యవస్థలపై శ్రద్ధ చూపడంతో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో 24 ప్రమాదాల ప్రాధాన్య ప్రాంతాలు గుర్తించినట్లు తెలిపారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రహదారుల పక్కన పెరిగిన కొమ్మలను తొలగించడం వంటి చర్యలతో ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. నగరంలోని జంక్షన్ల వద్ద సిగ్నలింగ్, లైటింగ్, బ్లింకింగ్ బల్బుల ఏర్పాటు అవసరాన్ని ప్రస్తావించారు. జగిత్యాల రోడ్డుపై పొదలు, కొమ్మలను తొలగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.
ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఆర్టీఏ కమిటీ సభ్యుడు పడాల రాహుల్, రోడ్లు–భవనాల శాఖ ఈఈ నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డి ని కలిసిన సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్, మార్చి 17( ప్రజాజ్యోతి )
ఇటీవల రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్



రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ఏప్రిల్ 2 న కరీంనగర్ లో జరిగే తన కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రిక అందజేసినట్టు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# నూతన రైతు భరోసా దరఖాస్తులకు ఆహ్వానం

- వివరాలు వెల్లడించిన మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్

రామగిరి, మార్చి 17 (ప్రజాజ్యోతి) :
రామగిరి మండలంలోని రైతులకు రైతు భరోసా పథకానికి సంబంధించి కీలక సమాచారం వెల్లడైంది. మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం, 2026 ఫిబ్రవరి 28 వరకు భూభారతి ద్వారా కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకం ప్రయోజనాల కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో అర్హులైన రైతులు త్వరితగతిన తమ దరఖాస్తులను సమర్పించాలని అధికారులు సూచిస్తున్నారు. దరఖాస్తు చేసుకునే సమయంలో రైతులు కొన్ని ముఖ్యమైన పత్రాలను జతచేయాల్సి ఉంటుంది. అందులో రైతు భరోసా దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా



సమర్పించాలి. ఈ పత్రాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని సూచించారు. అదేవిధంగా, ఇప్పటికే రైతు భరోసా పథకంలో నమోదు అయిన రైతులు తమ బ్యాంకు ఖాతాను మార్చుకోవాలనుకుంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించవచ్చని తెలిపారు. ముఖ్యంగా, గతంలో రైతు భరోసా పొందుతున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ ప్రకటనతో కొత్తగా పట్టాదారులైన రైతులకు రైతు భరోసా ప్రయోజనాలు పొందే మార్గం సుగమమైంది.

# యుద్ధం ఎఫెక్ట్... గ్యాస్ సిలిండర్ బంగారం

- కొరత పేరు చెప్పి... కష్టమర్లను కష్టాల్లోకి నెడుతున్న దళారులు
- బ్లాక్‌లో గ్యాస్ సిలిండర్లు... వినియోగదారులపై భారం
- అధికారుల నిర్లక్ష్యం... బ్లాక్ మార్కెట్‌కు లాభం

కరీంనగర్ క్రైం,మార్చి 17,ప్రజాజ్యోతి:





అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో దాని ప్రభావం ఇప్పుడు సాధారణ ప్రజల దైనందిన జీవితాలపై కూడా స్పష్టంగా కనిపిస్తోంది.ముఖ్యంగా గృహ వినియోగ ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాపై తీవ్ర అనిశ్చితి నెలకొనడంతో ప్రజల్లో ఆందోళన వాతావరణం ఏర్పడింది."ముందు ముందు గ్యాస్ దొరకదేమో", "ధరలు మరింత పెరిగిపోతాయేమో" అన్న భయాలతో వినియోగదారులు అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవడానికి, కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ డిమాండ్ ఒక్కసారిగా పెరగడంతో సరఫరా వ్యవస్థపై ఒత్తిడి పెరిగింది.ఇదే పరిస్థితిని కొంతమంది దళారులు, అక్రమ వ్యాపారులు తమ లాభాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వ నిర్ణయించిన ధరకు అందాల్సిన గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం బ్లాక్ మార్కెట్‌లో రూ.1400 నుంచి రూ.1500 వరకు విక్రయించబడుతోంది. కొన్నిచోట్ల దీనికంటే ఎక్కువ ధరకు కూడా అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం.అంతే కాకుండా యుద్ధానికి ముందు సాధారణ పరిస్థితుల్లోనే డెలివరీ పేరుతో అదనంగా రూ.50 నుంచి రూ.100 వరకు వసూలు చేసిన డెలివరీ సిబ్బంది, ఇప్పుడు మరింతగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. "ఇవ్వకపోతే సిలిండర్ ఇవ్వం" అని బెదిరింపులకు కూడా దిగుతున్నారని ఆరోపిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. అక్కడ సరఫరా ఆలస్యం అవుతుండటంతో ప్రజలు బ్లాక్ మార్కెట్‌పై ఆధారపడాల్సి వస్తోంది.కొంతమంది డీలర్లు కావాలనే నిల్వలు దాచిపెట్టి, కొరత సృష్టించి, అధిక ధరలకు అమ్ముతున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇక గ్యాస్ ఏజెన్సీల వద్ద కూడా స్పష్టత లేకపోవడం గమనార్హం.సరఫరా ఎప్పుడు వస్తుందో, ఎంతమేరకు అందుబాటులో ఉంటుందో చెప్పలేకపోవడంతో వినియోగదారులు గందరగోళానికి గురవుతున్నారు.ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.బ్లాక్ మార్కెట్‌పై ఎలాంటి కఠిన చర్యలు కనిపించకపోవడం,అదనపు వసూళ్లను నియంత్రించడంలో విఫలమవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి,సరఫరాను సక్రమంగా నిర్వహించి,అక్రమాలపై కఠినంగా వ్యవహరిస్తేనే ప్రజలకు ఉపశమనం కలుగుతుందని వినియోగదారులు కోరుతున్నారు.

# నేనింకా కాంగ్రెస్ లోనే ఉన్నా!

## సంజయ్ తో కలిసి పనిచేయడానికి అతడు ఎ పార్టీ లో వున్నాడు..

జగిత్యాల ప్రతినిధి, మార్చి17,(ప్రజాజ్యోతి)
"కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి , జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లడుతూ.. తనతో కలిసి పనిచేయాలంటూ సంజయ్ చేసిన వ్యాఖ్యలను జీవన్ రెడ్డి తప్పుబట్టారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తనతో కలిసి పనిచేయాలని సంజయ్ నాకు ఆఫర్ ఇవ్వడం ఏంటని మండిపడ్డారు. అసలు ఆయనది ఏ పార్టీ అని.. స్పీకర్ ఏమో ఆయన బీఆర్ఎస్‌లో ఉన్నారని అంటున్నారని కామెంట్ చేశారు. సంజయ్ ఏమో కాంగ్రెస్‌లో కలిసి పనిచేద్దాం అంటున్నారని, అసలు నాకు ఆఫర్ ఇవ్వడానికి అసలు సంజయ్ ఎవరని ప్రశ్నించారు. తాను పార్టీ మారాలని ఆలోచించేందుకు కారణం ఎమ్మెల్యే సంజయ్ అని తెలిపారు. తాను ఇంకా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీతో తనది 40 ఏళ్ల బంధం ఉందని, ఎంత ఒత్తిడి ఉంటే పార్టీ మార్పుపై ఆలోచిస్తున్నానో అర్థం చేసుకోవాలని జీవన్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీలోకి సంజయ్ రావడం వల్లే జిల్లాలో చిచ్చు రేగిందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తాను పార్టీ వీడతానని ఎప్పుడూ చెప్పలేదని, అసలు అటువంటి ఆలోచన



రావడానికి కారణమే సంజయ్ అని మండిపడ్డారు. 2014లో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాను ప్రజల హక్కుల కోసం పోరాడానని గుర్తు చేశారు. కానీ, ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ ప్రజల అభివృద్ధి హక్కును సాధించలేకపోతున్నారని విమర్శించారు. వక్రమార్గాన వెళ్తే ప్రజలు ఎన్నటికీ హర్షించరని హితవు పలికారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, మరో పార్టీలో ఉంటూ సీనియర్ నేతలకు ఆఫర్లు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. జగిత్యాల కాంగ్రెస్‌లో పాత, కొత్త నేతల మధ్య పొసగడం లేదని ఈ వ్యాఖ్యల ద్వారా మరోసారి స్పష్టమైంది. తాజాగా జీవన్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధిష్ఠానం ఏ విధంగా రియాక్ట్ అవుతుందో వెయిట్ చేయాల్సిందే మరి.

# వేములవాడఫైర్, స్టేషన్, ఆఫీసర్స్ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్నిప్రమాదాల పైన అవగాహన కార్యక్రమం.

వేములవాడ,మార్చ్,17:ప్రజాజ్యోతి.
99 రోజుల ప్రజాపాలనలో భాగంగా వేములవాడ ఫైర్ స్టేషన్ ఇన్చార్జి, ఫైర్ ఆఫీసర్ సిహెచ్ శంకర్ ఆధ్వర్యంలో వేములవాడ కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫైర్ సేఫ్టీ ఆఫీసర్స్ అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మనం తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం



జరిగింది అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే స్పందించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు తగు సూచనలు చేశారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ సిహెచ్ శంకర్, ఎఫ్ ఎఫ్ టీ ఎమ్ దుర్గ రాజ్, ఎఫ్ ఎఫ్ ఎమ్ రాజేశ్వర్, ఎఫ్ ఎఫ్ ఏ శేఖర్, పి. ఈ. టీ చేకూర్తి నవీన్,స్కూల్ టీచర్స్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# తుంగతుర్తి,ఎమ్మెల్యేను,బర్తరఫ్ చేయాలి. బీజేపీ రాష్ట్ర ఎస్. సి, మోర్చా ప్రధాన కార్యదర్శి. కుమ్మరి. శంకర్.

వేములవాడ,మార్చ్,17:ప్రజాజ్యోతి.
ఈ రోజు కరీంనగర్ పార్లమెంట్ ఆఫీస్ లో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు దళిత నాయకులు కార్పొరేటర్స్ మరియు కౌన్సిలర్స్ పాల్గొన్నారు తుంగతుర్తి mla మందుల సామిల్ దళితుడు కాదు క్యాన్వర్టడ్ క్రిస్టియన్ ఎమ్మెల్యేకు అనర్హుడు దళిత సమాజాన్ని మోసం చేస్తున్నాడు అని వెంటనే mla
సామిల్ ను బర్తరఫ్ చేయాలి అని ధర్నా చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కౌన్సెలర్ కుమ్మరి శంకర్ రాష్ట్ర నాయకులు రమణ రెడ్డి కౌన్సెలర్ రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి.కరండ్ల మధుకర్
కరీంనగర్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు
కార్పొరేటర్ సోమిడి వేణు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంతి మహేష్ జిల్లా నాయకులు



సురువు వెంకట్,రాజేష్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

## ముగ్గురు అరెస్ట్,మూడు వాహనాల సీజ్
## కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి

కరీంనగర్ క్రైం,మార్చి 17,ప్రజాజ్యోతి:
అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని,కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ క్రమంలో సోమవారం నిర్వహించిన విస్తృత పెట్రోలింగ్‌లో మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు గుర్తించి సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.వివరాల్లోకి వెళితే... సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బొంకూరి నరేష్ అనుమతులు లేకుండా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద పోలీసులు అడ్డుకుని పట్టుకున్నారు.అదే విధంగా రేకుర్తి గ్రామానికి చెందిన పర్వతం శ్రీకాంత్, వాహన యజమాని నూనె సారయ్య గూడ్స్ క్యారియర్ వాహనంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా మొగ్దుంపూర్ వద్ద పోలీసులు పట్టుకున్నారు.మరో ఘటనలో చేగుర్తి గ్రామానికి చెందిన ఎలుకపెల్లి నవీన్ ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద అదుపులోకి తీసుకున్నారు.ఈ మూడు ఘటనల్లో పాల్గొన్న నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి,వారిని కోర్టులో హాజరుపరచినట్లు సీఐ తెలిపారు.అక్రమ రవాణాకు వినియోగించిన మూడు వాహనాలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తారని,ప్రత్యేక టీంల పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తామని అన్నారు.అక్రమ ఇసుక రవాణా




పర్యావరణానికి, ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు,ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సీజ్ చేసిన వాహనాలను కోర్టు అనుమతితో వేలం వేయడానికి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా అక్రమ రవాణా గురించి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేసి సహకరించాలని ఆయన కోరారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ చోరీ

తిమ్మాపూర్ మార్చి 17 ( ప్రజాజ్యోతి ) :
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డీ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ చోరీ జరిగింది. స్వామివారి కిరీటం, అమ్మవారి నగలు, ఇతర ఆభరణాలు కనిపించకపోవడంతో



ఆలయ కమిటీకి, పోలీసులకు సమాచారం అందించారు. దాదాపు ఆభరణాల విలువ రూ.10 లక్షల పైనే ఉంటుందని పండితులు తెలిపారు. ఆలయ దర్వాజా వద్ద గునపం, వాటర్ బాటిల్ పెట్టుకొని తీరిగ్గా దొంగతనం చేసినట్టు ఆనవాళ్లు ఉన్నాయి. ఎల్ఎండి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఫింగర్ ప్రింట్, క్లూస్ టీం విభాగాలకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తామని తెలిపారు.

# వేములవాడలో భక్తుల రద్దీ – బద్దిపోచమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

వేములవాడ,మార్చ్,17:ప్రజాజ్యోతి.
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలైన శ్రీ భీమేశ్వర స్వామి మరియు శ్రీ బద్దిపోచమ్మ ఆలయాలను సోమవారం భక్తులు దర్శించుకున్నారు.



మంగళవారం శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించడం, కల్లు బెల్లం శాఖ పట్నాలు వేయడం ఇక్కడ ఆనవాయితీగా కొనసాగుతోంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని వివిధ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆలయాలకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. చలువ పందిళ్లు, క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు పారిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే కూల్ వాటర్ బబుల్స్ ద్వారా తాగునీరు అందుబాటులో ఉంచి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పిస్తున్నారు.

# పెండింగ్ లో ఉన్న డిఏ బకాయిలు విడుదల చేయాలి

చొప్పదండి ,మార్చి 17 ( ప్రజాజ్యోతి):
చొప్పదండి మండల విద్యా వనరుల కేంద్రం లో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డి టి ఎఫ్)సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని విద్యారంగ సమస్యలపై మాట్లాడారు. పెండింగ్లో ఉన్న డిఏ బకాయిలు విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించే దశగా డీఎస్సీ నిర్వహించాలని, అర్హత గల ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్మోహన్ మాట్లాడుతూ, పదవీ విరమణ వయస్సు పెంపు విషయం పత్రికల్లో ప్రచారం కావడంతో ప్రభుత్వం పదవి విరమణ వయసు పెంపు విషయం విరమించుకోవాలని కోరారు. రాష్ట్ర పూర్వ ఆడిట్ కమిటీ కన్వీనర్ దామెర యేసు రెడ్డి మాట్లాడుతూ, సంఘ బలోపేతానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని, సంఘ నిర్మాణానికి అంకితభవంతో పనిచేయాలని అప్పుడే విద్యారంగ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. అనంతరం డిటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కౌన్సిలర్ కనుగంటి రాజమౌళి పాల్గొనగా, ఎన్నికల అధికారిగా రాష్ట్ర కౌన్సిలర్, జోనల్ కన్వీనర్ సముద్రాల అంజయ్య వ్యవహరించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుర్రం శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉత్కం వేణుగోపాల్ ,ఉపాధ్యక్షులుగా ఒప్పుల కరుణాకర్, గట్టు జయ, కార్యదర్శులు గా సంకనభట్ల సురేందర్, జీ .వీరేశం, ఏ. హరిలీల, జిల్లా కౌన్సిలర్ గా వైద్యుల రాజిరెడ్డి, కనిగంటి రాజమౌళి, సముద్రాల అంజయ్య, ఎండి షరీఫ్, శ్రీకాంత్, గౌడ వెంకటస్వామి, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా కొండ రవి, ఆడిట్ కమిటీ సభ్యులుగా రాజకుమార్, యశోద ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సముద్రాల అంజయ్య తెలిపారు.

# 6గ్యారంటీలఅమలులో,ప్రభుత్వం,వైఫల్యం,తహసిల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి.

వేములవాడ,మార్చ్,17:ప్రజాజ్యోతి.
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని వేములవాడ పట్టణ బీజేపీ నాయకులు విమర్శించారు. మంగళవారం గ్యారంటీలను తక్షణమే అమలు చేసి ప్రజలకు అందించాలని కోరుతూ తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్లు కొండ్లెపు ముత్యం, మైలారం శ్రీనివాస్, వంగల శ్రీనివాస్,రేగుల శ్రీకాంత్, బోనాల శివ, మామిండ్ల లక్ష్మీరాజం రేగుల రాజ్ కుమార్, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్ కుమార్, వివేక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ చవితిలో నిండు అసెంబ్లీలో వందేమాతరం గీతాన్ని అవమానించి బహిష్కరించి వెళ్లిన ఎంఐఎం పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో నివసించాలంటే జాతీయగీతం వందేమాతర గీతం



ఆలపించాల్సిందేనని హెచ్చరించారు

# నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు: సృజన అభినందన



సత్తుపల్లి మార్చి17(ప్రజా జ్యోతి) ప్రముఖ సాహిత్యకారుడు నందిని సిధారెడ్డి రాసిన అనిమేష కవితా సంపుటికి కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు లభించడం పట్ల సృజన సాహితీ సమాఖ్య హర్షం వ్యక్తం చేసింది.తెలంగాణ రాష్ట్రానికి చెందిన సిధారెడ్డి ఉభయ తెలుగు రాష్ట్రాలలో సాహిత్యకారునిగా పేరు గడించారని,ఆయనకు లభించిన అవార్డు తెలుగు వారికి దక్కిన గౌరవంగా సృజన నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిధారెడ్డితో సృజనకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ అనేక సదస్సులలో ఆయనతో కలసి పాల్గొనే అవకాశం లభించిందని అన్నారు.సృజన నిర్వాహకులు రామకృష్ణ, గట్టే వాసు, ఆడమ్స్, మధుసూ దన రాజు, పసుపులేటి నాగేశ్వరరావు సిధారెడ్డికి అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన డాక్టర్ మట్టా



సత్తుపల్లి మార్చి17(ప్రజా జ్యోతి) పట్టణంలోని రేజర్ల రోడ్డు లో గల ఫోటోగ్రాఫర్స్ క్రికెట్ టోర్నమెంట్ ను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు 16 టీములు రావడంతోటి, ఆయన టాస్ వేసి, ఈరోజు తలపడుతున్న ఖమ్మం ఫోటోగ్రాఫర్ టీమ్, సింగరేణి కారేపల్లి ఫోటోగ్రాఫర్స్ టీం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇలా ఆటలు పోటీలు పెట్టడం వల్ల ఒకరికొకరు స్నేహ స్వభావం పెరుగుతుందని, వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చు అని, ప్రతి ఒక్కరికి బంధాలు, అనుబంధాలు, మెరుగుపడతాయని ఇలా అలవాటు చేసుకోవడం మంచి పద్ధతి అని తెలియజేశారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు ఫోటోగ్రాఫర్స్ ఉన్నారు.

# రెప్పపాటులో తప్పిన ప్రమాదం...!

– ఒక్క అడుగు తేడాతో పెచ్చులూడిన పై కప్పు





నేలకొండపల్లి, మార్చి 17 ప్రజా జ్యోతి: ఒకే ఒక్క అడుగు బయటకు పడటంతో ఒక్కసారిగా పై కప్పు పెచ్చులూడి పడ్డాయి. దీంతో పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన తేజావత్ కోటేశ్వరరావు ఇంటి పై కప్పు శిథిలావస్థలో ఉండటంతో పై పెచ్చులూడి పడ్డాయి. మంగళవారం ఉదయం కోటేశ్వరరావు సతీమణి బుజ్జి భర్త కోటేశ్వరరావు కు భోజనం పెట్టేందుకు ఇంట్లో కి వెళ్లి అన్నం పెట్టుకుని ఒకే ఒక్క అడుగు బయటకు పడింది. అంతే ఒకేసారి భారీ శబ్దం వచ్చింది. ఇంటి పై కప్పు పెద్ద ఎత్తున పెచ్చులూడి పడ్డాయి. పెద్ద పెచ్చులు ఊడి పడటంతో ఉలిక్కిపడి బాధితురాలు భయంతో పరుగులు తీసింది. రెప్పపాటులో 'ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. పెచ్చులు ఇంట్లో సామాన్లు పై పడటంతో అవి దెబ్బతిన్నాయి. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కోటేశ్వరరావు అప్పటి వరకు ఇంట్లో ఉన్నాడు. కాసేపు బయట ఉందామని అప్పుడే బయటకు వెళ్లాడు. ఆయన కు భోజనం తెచ్చేందుకు వెళ్లిన సమయంలోనే ఈ ప్రమాదం జరిగింది. లేకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

## చెరుకు సాగులో
# యాంత్రీకరణ పై అవగాహన సదస్సు

– కోయంబత్తూరులో చెరుకు రైతుల క్షేత్ర పరిశీలన






నేలకొండపల్లి, మార్చి 17 ప్రజా జ్యోతి: చెరుకు సాగు లో ఆదునిక పద్ధతులు, యాంత్రీకరణ పై చెరుకు రైతులకు అవగాహన కల్పించేందుకు కోయంబత్తూరు లో క్షేత్ర పరిశీలన చేశారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం ముధకాన్ షుగర్ అండ్ పవర్ ఇండ్రస్టీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో చెరుకు రైతుల క్షేత్ర స్థాయి పర్యటన ను నిర్వహించారు. కొయ్యంబత్తూరు లోని షుగర్ కేన్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కేంద్రంలో రెండు రోజుల పాటు అవగాహన కల్పించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చెరుకు రైతులు పండించిన విధానం పై అవగాహన కల్పించారు. ఆధునిక పద్ధతులు, యాంత్రీకరణ వినియోగం. తక్కువ ఖర్చు, ఎక్కువ దిగుబడి... తదితర అంశాల పై అవగాహన కల్పించారు. చెరుకు సాగులో –మెళుకువలు, చెరుకు విస్తీరణం పెంచేలా వివిధ పద్ధతుల పై అవగాహన కల్పించారు. ఈ పర్యటన లో మధుకాన్ ప్యాకరీ డీజీఎం అప్పారావు కేన్. మేనేజర్ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సూరపనేని రామకృష్ణ, రాజేశ్వరపురం సర్పంచ్ దండా రంగయ్య, మాజీ ఎంపీటీసీ కట్టెకోల సుధాకర్, సొసైటీ మాజీ చైర్మన్ చింతనిప్పు సైదులు, బొనగిరి కిరణ్, మంకెన వెంకటేశ్వరరావు, ఇంటూరి ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వీకేసీఎం గని మేనేజర్‌ని కలిసిన రజాక్



కొత్తగూడెం సింగరేణి, మార్చి 17 – ప్రజాజ్యోతి: సింగరేణి కొత్తగూడెం ఏరియా వీకేసీఎం పిట్ సెక్రటరీ గోపు కుమార స్వామి పిట్ కమిటీ సభ్యులు తో ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ నేతృత్వంలో మేనేజర్ మురళి ని కలిసారు. మ్యాన్పవర్, ఉత్పతి ఉత్పాదకత, ట్రాన్స్ఫర్ట్, డిప్యూటేషన్ మీద జేవీఆర్ ఓసీపి లో పనిచేస్తున్న అందరిని తీసుకు రావాలని, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పై చర్చించడం ,వేసవి కాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరటం జరిగినది. దీనికి మేనేజర్ దానికి సానుకూలంగా స్పందిస్తూ పై అధికారులకి తెలియజేస్తూ పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్టీయూసి నాయకులు పోషం శ్రీనివాస్, భీముడు, కలవలాశ్రీనివాస్, రామారావు, దుర్గాసింగ్, లక్ష్మణ్ రాజు, రహీం, అక్బర్ పాషా, ఈశ్వర్ , దిలీప్ కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జి సంజయ్ తది తరులు పాల్గొన్నారు.

# భూసేకరణ పై జేసీతో సమావేశం

కొలిక్కిరాని పరిహారం చెల్లింపు




కారేపల్లి, మార్చి 17, ప్రజా జ్యోతి: డోర్నకల్– భద్రాచలం రోడ్ రైల్వే లైన్ డబ్లింగ్ పనుల కోసం సేకరణ చేసిన భూములకు రేటు విషయంలో చర్చించేందుకు ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి సింగరేణి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్వాసితులు కోరిన రేటును నిర్ణయించేందుకు అధికారులు అంగీకరించకపోవడం చర్చలు కొలిక్కి రాలేదు. వ్యవసాయ భూమికి ఎకరానికి 91 లక్షల చొప్పున, ఇళ్ల స్థలాలకు గజానికి 20వేల రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని బాధితులు అధికారులను కోరారు. ఆ రేటు సాధ్యపడదని అధికారులు తేల్చివేస్తూ వ్యవసాయ భూమికి ఎకరానికి 18 లక్షల రూపాయలు, ఇళ్ల స్థలాలకు గజానికి రూ. 6300 చెల్లిస్తామని స్పష్టం చేశారు. నిర్మించిన ఇళ్ల విషయంలో మున్నీర్ అనే బాధితుడి ఇంటికి ఆర్ అండ్ బి అధికారుల ఎస్టిమేషన్ అదనంగా కల్పించే పరిహారంతో రూ.46 లక్షలు వస్తాయని ఉదాహరిస్తూ అధికారులు ప్రకటించారు.ఏజెన్సీ ప్రాంతాల భూసేకరణలో చెల్లించిన రేట్లనే చెల్లిస్తామని అధికారులు పేర్కొనడంతో దానికి నిర్వాసితులు అంగీకరించలేదు. నాన్ ఏజెన్సీ విషయంలో అక్కడి భూముల ధరలను కూడా పరిగణలోకి తీసుకొని మానవతా దృక్పథంతో న్యాయం చేయాలని బాధితులు కోరారు. మరోసారి ఏర్పాటు చేసే సమావేశం నాటికి ఆలోచించుకొని నిర్ణయం తెలపాలని అధికారులు పేర్కొన్నారు. రైతులు, ఇళ్ళు కోల్పోయిన వారు కోరిన విధంగా పరిహారాన్ని చెల్లించి న్యాయం చేయాలని కోరుతూ సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ ఆధ్వర్యంలో జేసీ శ్రీనివాసరెడ్డి కి నిర్వాసితులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సమావేశంలో సింగరేణి తహసిల్దార్ఎ రమేష్, రైల్వే జేఈ శ్రీకాంత్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జగదీష్ , జీపీవో బంపర్ భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## కాలయాపన
# చేయకుండా సమస్యలు పరిష్కరించాలి

– లేకుంటే ఆందోళన మరింత ఉద్రిక్తం చేస్తాం

– నల్ల బడ్జిలతో గుర్తింపు సంఘం నిరసన – మెమొరాండం అందజేత





కొత్తగూడెం సింగరేణి, మార్చి 17 – ప్రజాజ్యోతి: సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందని గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. మంగళవారం ఉదయం కార్పొరేట్ ఏరియాలో అన్ని డిపార్ట్మెంట్స్ నందు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపి మెమొరాండం అందచేశారు. సింగరేణి యాజమాన్యం కొన్ని సమస్యల ను స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో అంగీకరించి ఇంత వరకు వాటిపై అమలు కోసం యాజమాన్యం సర్క్యులర్ లు జారీ చేయలేదని ఏఐటియుసి నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా మారుపేర్ల విజిలెన్స్ కేసుల సమస్య, సొంత ఇంటి పథకం, పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ సమస్య, డిస్మిస్ కార్మికుల కు ఒక అవకాశం కల్పించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తుందని కనుక భవిష్యత్తు కార్యాచరణ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు, ఏఐటియుసి ఈ నెల 18 నుండి 30 వరకు గోలేటి టూ కొత్తగూడెం బస్ జాతా ప్రారంభం కానుందని, 30న సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించనున్నాం అని ఏఐటియుసి నాయకులు తెలిపారు,సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను మరియు ఏప్రిల్ లో జరగబోయే సమ్మె విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు, జరగబోయే ఆందోళన కార్యక్రమంలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని సింగరేణి సంస్థ మనుగడను కాపాడాలని ఏఐటియుసి నాయకులు కోరారు, ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి, రాము, పిట్ కార్యదర్శిలు నరేష్, సుధీర్, అనంతలక్ష్మి, సూర్యప్రభ, జీవి రమేష్,శ్యాం, శ్రీనివాస్ ,ఏఐటియుసి నాయకులు ప్రశాంత్, నాగయ్యా, సరిత, ప్రవీణ్, వేమనాచారి, లక్ష్మయ్యా తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమిస్తాం.. అడ్డుకునేదెవరు...!

– ఫుట్‌పాత్‌లపై ఫుల్ బిజినెస్
– అధికారుల ఆదేశాలు బొత్తిగా పట్టించుకోరా!
– డ్రైనేజీలపై దుకాణాలు.. మెయిన్ రోడ్లపై ఆక్రమణల మోత
– నోటీసులు ఇచ్చినా మారని వ్యాపారులు..
– కఠిన చర్యలే మార్గమా!
– రెడ్ కార్పెట్ లా అధికారుల నోటీసులు
– అధికారులు జర దృష్టి సారించరూ!





ఇల్లందు, మార్చి 17, ప్రజాజ్యోతి: ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో అధికారుల ఆదేశాలు పూర్తిగా భేఖాతర్ అవుతున్నాయి. ఫుట్‌పాత్‌లు, డ్రైనేజీలు ప్రజల సౌకర్యం కోసం ఉన్నా, అవి ప్రస్తుతం వ్యాపారాల కేంద్రాలుగా మారిపోయాయి. ముఖ్యంగా మెయిన్ రోడ్లలో, ఆమ్ బజార్ ప్రాంతంలో ఫుట్‌పాత్‌లపై దుకాణాలు, డ్రైనేజీలపై కబ్జాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. నోటీసులు ఇచ్చినా వ్యాపారులు తమ పంథాను మార్చుకపోవడం గమనార్హం. దీంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**ఫుట్‌పాత్, డ్రైనేజీల్లో నిబంధనలు!**

మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం ఫుట్‌పాత్‌లు, డ్రైనేజీలపై ఎలాంటి వ్యాపారాలు చేయరాదు. అయితే ఇల్లందులో పరిస్థితి పూర్తిగా విరుద్ధంగా కనిపిస్తుంది. కొన్ని సంవత్సరాలుగా వ్యాపారులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసుకుని నిరభ్యంతరంగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. ప్రత్యేకంగా ఆమ్ బజార్, మెయిన్ రోడ్లలో డ్రైనేజీలపై కబ్జాలు పెరిగిపోయాయి.

**రద్దీలోనే వ్యాపారాలు**

ఇల్లందు మెయిన్ రోడ్డు, ఆమ్ బజార్ లో వివిధ వ్యాపారాలు కొనసాగుతున్నడంతో నిత్యం ప్రజలతో ఆ ప్రాంతం రద్దీగా ఉంటుంది. మరోవైపు వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. గత మున్సిపల్ పాలక వర్గం మెయిన్ రోడ్డు వెంబడి పాదాచారుల కోసం ఫుట్ పాత్ ను ఏర్పాటు చేశారు. ప్రధాన రోడ్డు వెంబడి రహదారిని అనుకొని ఉన్న ఆ ఫుత్ పాత్ పై వ్యాపారస్తులు ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దుకాణాలు రహదారిపైకి చొచ్చుకొని రావడం, పాదాచారులకు నడిచే దారి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనివల్ల రహదారిపైకి వచ్చే వాహనాలు వేగంగా వెళ్లడం వల్ల అరపాదడప ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. మెయిన్ రోడ్డులోని కూరగాయల మార్కెట్ వద్ద ప్రతిరోజు పదుల సంఖ్యలో ఆటోలతోపాటు వివిధ వాహనాలు నిలపడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఫుట్ పాత్, డ్రైనేజీలపై వ్యాపారాలు కొనసాగించే వారికి మున్సిపల్ అధికారులు నోటీసులతోపాటు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వారిని బేఖాతర్ చేస్తూ వారి వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మెయిన్ రోడ్డు ఫుట్ పాత్, ఆమ్ బజార్ డ్రైనేజీలను ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఫుట్ పాత్, డ్రైనేజీలపై వ్యాపారాలు చేస్తే చర్యలు తీసుకుంటాం: గణేష్, కమిషనర్, ఇల్లందు మున్సిపాలిటీ ఇల్లందు మున్సిపాలిటీ లోని మెయిన్ రోడ్డు ఫుట్ పాత్, ఆమ్ బజార్ డ్రైనేజీలపై వ్యాపారాలు కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. మెయిన్ రోడ్డు ఫుట్ పాత్, ఆమ్ బజార్ డ్రైనేజీలపై వ్యాపారాలు చేసే వారిని గుర్తించి నోటీసులు ఇచ్చాం. ఫుట్ పాత్, డ్రైనేజీలపై వ్యాపారాలు కొనసాగించవద్దు. నిబంధనల మేరకు మాత్రమే వ్యాపారాలు చేసుకోవాలి.

# ఏసీ రిఫ్రిజిరేటర్ వితరణ



కారేపల్లి, మార్చి 17, ప్రజాజ్యోతి: జామే మస్జిద్ కారేపల్లి యందు సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన దివంగత రైల్వే ఎంప్లాయ్ షేక్ సర్దార్ జ్ఞాపకార్థం సుమారు 60 వేల రూపాయల విలువగల ఏసి రిఫ్రిజిరేటర్ ను మస్జిద్ కొరకు వారి కుమారులు షేక్ సద్దాం, ఆజం, కుటుంబ సభ్యులు మంగళవారం వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జామే మస్జిద్ అధ్యక్షులు షేక్ మునీరుద్దీన్ పటేల్, ఉపాధ్యక్షులు షేక్ షఫీ, షేక్అబ్దుల్ మతిన్, యాకుబ్ పాషా, షేక్ జహీర్,షేక్ జావీద్,మొహమ్మద్ రెహమాన్ ఫిరోజ్ (బూది) షేక్ రియాజ్, షేక్ జాఫర్,మహబూబ్ పాషా, షేక్ యాకుబ్,ఇస్మాయిల్ అతీ క్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదర్శ విద్యార్థికి
# జవహర్ నవోదయలో సీటు

చింతకాని మార్చి 17:ప్రజా జ్యోతి చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ లో ఐదవ తరగతి చదువుతున్న లింగం భువనేశ్వరి జవహర్ నవోదయలో సీటు సాధించింది. జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలు దేశవ్యాప్తంగా డిసెంబర్ 13న జరిగాయి. ఈరోజు పరీక్ష ఫలితాలు వెలుబడ్డాయి. ఈ పరీక్షలో లింగం భువనేశ్వరి అత్యంత ప్రతిభ కనపరిచి 88.75 మార్కులతో జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించింది. భువనేశ్వరి తండ్రి లింగం కొండలరావు నాగులవంచలో ఓ ఎరువుల దుకాణంలో పనిచేస్తున్నాడు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల మేనేజ్మెంట్ , ఉపాధ్యాయులు అభినందించారు.



## సింగరేణి వ్యాప్త
# పెండింగ్ సమస్యలపై కెఓసిలో నిరసన

కెఓసి మేనేజర్‌కి ఏఐటీయూసీ వినతిపత్రం అందజేత





టేకులపల్లి, మార్చి17,ప్రజాజ్యోతి: ఇల్లందు ఏరియా కెఓసి పిఓ కార్యాలయం ఎదుట ఎఐటియుసి గుర్తింపు సంఘం కెఓసి పిట్ కార్యదర్శి మాలోత్ హరీసింగ్ ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కార్మికులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిలిపి, కెఓసి మేనేజర్ శ్రీనివాస్ ను ఏఐటీయూసీ నాయకులు మర్యాదపూర్వ కంగా కలిసి వినతి పత్రం అందజేశారు.కెఓసి ఫిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్ మాట్లాడుతూ కార్మికుల సొంతింటి పథకాన్ని నెరవేర్చాలి,మెడికల్ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని కార్మికుల మారుపేరులను మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త అండర్ గ్రౌండ్ గనులను ఓపెన్ చేయాలని ఆయన ఈ ఈ సందర్భంగా సింగరేణి యజమాని డిమాండ్ చేశారు. అధికారులకు పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ ను చెల్లించిన విధంగా కార్మికులకు కూడా చెల్లించాలని, సింగరేణి లో ఉన్న పలు సమస్యలను యాజమాన్యం పరిష్కరించాలని ఆయన తెలిపారు.లేనిపక్షంలో సమ్మె చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సింగరేణి పారిశ్రామిక ఆశాంతికి యాజమాన్యం నైతిక బాధ్యత వహించాల్సి వస్తోంది అని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు,బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బానొత్ బాలాజీ,ఫిట్ సహాయ కార్యదర్శి షెక్ సర్వర్, బొల్లెద్దుల శ్రీనివాస్, ఖాదర్, ఇబ్రహీం,సామల శ్రీనివాస్, యాకూబ్, వెంకటనర్సయ్య, దల్ సింగ్, షబ్బీర్, హథిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ వ్యవహారంపై సిట్ విచారణ చేయనుంది. దుబాయ్ లింకులు, డ్రగ్స్ దందా, నమిత్ శర్మ రియల్ వ్యాపారాలు తదితర అంశాలపై సిట్ విచారణ జరపనుంది. ఈ డ్రగ్స్ కేసులో వీటిని ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు? ఈ పార్టీలో పాల్గొనేందుకు వచ్చిన వ్యాపారులు ఎవరు? వారికి మీకు ఉన్నా లింకులు, దుబాయ్ లింకులు తదితర అంశాలపై పలు కోణాల్లో విషయాలను రాబట్టేందుకు ఈ సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి సిట్ నివేదికను అందించనుంది. మొయినాబాద్‌లోని పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్‌పై ఆదివారం పోలీసులు అకస్మికంగా దాడి చేశారు. ఈ సమయంలో న్యూఢిల్లీకి చెందిన నమిత్ శర్మ.. కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. వారిని చుట్టిముట్టారు. ఈ సందర్భంగా 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించారు. వారిలో పలువురికి పాజిటివ్ వచ్చింది. వారిలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ సైతం ఉన్నారు. ఆయనకు కూడా డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చింది. అలాగే పైలట్ రోహిత్ రెడ్డికి పాజిటివ్ వచ్చింది. ఈ నేపథ్యంలో వీరిద్దరికి వారి వారి పార్టీల నుంచి నోటీసులు అందాయి. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలంటూ వారికి ఆయా పార్టీలు స్పష్టం చేశాయి. అప్పటి వరకు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొన్నాయి.

## నందిని సిధారెడ్డికి సీఎం రేవంత్ అభినందనలు

మొదటిపేజీ తరువాయి..

అనిమేష కవితా సంపుటిలో హృద్యంగా తెలియజేసిన మానవతావాది సిధారెడ్డి అని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో అక్షరాలను ఆయుధాలుగా మలిచి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని వ్యాప్తి చేసిన ఘనత సిధారెడ్డికి దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పలు కవితా సంపుటాలు, రచనలతో ఆధునిక తెలంగాణ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన సాహితీవేత్తల్లో సిధారెడ్డి ముందువరుసలో ఉన్నారని సీఎం తెలిపారు.

## యువతకు ఉన్నత విద్యామండలి కొత్త కోర్సులు

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తాము ప్రతిపాదించే కొత్త కోర్సులకు సంబంధించిన వివరాలు తమ కౌన్సిల్ సభ్యుల సమక్షంలో వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కళలను నిజం చేసేందుకు తెలంగాణలోని అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం సుమారు 39 కోర్సులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి విజన్ లో భాగమైన 2047 లక్ష్యాన్ని పూర్తి చేసే ప్రయత్నంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కొత్త కోర్సులను రూపొందించామన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు 19 కోర్సులు, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం మరో 10 కోర్సులను తక్షణమే ఉపాధి కల్పించేవిగా ఆచరణలోకి తేబోతున్నామని, ఏఈడీపీ(అప్రెంటీస్ ఎనేబుల్డ్ డిగ్రీ ప్రొగ్రామ్స్)లో భాగంగా మరో 10 కోర్సులు ప్రవేశపెడుతున్నామని స్పష్టం చేశారు. 2030 సంవత్సరానికి మూడు లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి పబ్లిక్ అండ్ ప్రయివేటు భాగస్వామ్యంతో తెలంగాణాలోని వివిధ రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఏర్పడే అవకాశాలున్నాయని, ఆ ఉద్యోగాలను సాధించేందుకు తెలంగాణ యువతను సిద్ధం చేయాలన్న లక్ష్యంతో ఉన్నత విద్యామండలి పనిచేస్తుందని బాలకిష్టారెడ్డి వివరించారు. కళాశాలల్లో క్యాలిటీ టీచింగ్, మానిటరింగ్, అకడమిక్ పార్టిసిపేషన్, రీసెర్చ్ తదితర అంశాలను తప్పనిసరిగా పాటించాలని ఛైర్మన్ సూచించారు. వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీ, డాటా సైన్స్ వంటి ప్రత్యేక కోర్సులలో విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు కల్పించే ప్రయత్నంలో భాగంగా యూనివర్సిటీలకు, ఆయా కళాశాలకు తగిన సలహాలు-సూచనలు అందిస్తున్నామన్నారు. మండలి మరో వైస్ ఛైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులు కోర్సు పూర్తి చేయడంతో పాటు నైపుణ్యం తప్పని సరిగా ఉండాలని సూచించారు. ఎన్ని ఉన్నత చదువులు చదివినా నైపుణ్యం లేని చదువువల్ల ప్రయోజనం, ఉపాధి రెండూ ఉండవన్నారు. కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ మాట్లాడుతూ యూనివర్సిటీ లేదా కళాశాల తాము నిర్వహించే కోర్సులకు సంబంధించి ఖచ్చితంగా ల్యాబ్స్ నిర్వహించాలని సూచించారు. కొత్త కోర్సులు ప్రారంభించి వదిలివేయడమే కాకుండా వాటిపై తప్పని సరిగా తమ వైపు నుండి ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.

## ఫిరాయింపులపై కేటీఆర్ ప్రస్తావన

హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీలో మాజీ మంత్రి కేటీఆర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య మాటల యుద్ధం సాగింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్ పై స్పీకర్ తీర్పును కేటీఆర్ ప్రస్తావించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే దానం కాంగ్రెస్ బీ ఫామ్ పై ఎంపీగా పోటీ చేశారని అన్నారు. దానం పార్టీ మారినట్లు ఆధారలు లేవని స్పీకర్ తీర్పు చెప్పడాన్ని తప్పుబట్టారు. అయితే కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన స్పీకర్.. కేటీఆర్ జడ్జిమెంట్ మొత్తం చదవకుండా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. తనపై విమర్శలు చేసిన ప్రతీ సారి మీడియా ముందుకు వచ్చి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఉన్నత పదవిలో ఉన్న తనను అవమానించడం కరెక్ట్ కాదన్నారు. పార్టీ ఫిరాయింపులపై జడ్జిమెంట్ కాపీ పూర్తిగా చదివి మాట్లాడాలని కేటీఆర్ కు సూచించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. జడ్జి స్థానంలో ఉన్న స్పీకర్ నే ప్రశ్నించడం కరెక్ట్ కాదన్నారు. బీఆర్ఎస్ నిజాయితీగా ఉంటే ఎందుకు ఎన్నికల్లో ఓడిపోతుందని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ అని ఫైర్ అయ్యారు. అధికారంలో ఉన్నపుడు ఒకలా..ప్రతిపక్షంలో ఉన్నపుడు మరో విధంగా మాట్లాడటం కేటీఆర్ కే చెల్లుతుందన్నారు.

## హ్యామ్ రోడ్ల పేరుతో 18వేల కోట్ల కుంభకోణం



మొదటిపేజీ తరువాయి..

అడ్వాన్సులు ఇస్తే రేవంత్ రెడ్డి వద్దు అని గొడవ పెట్టారని.. ఇప్పుడు 10 శాతం మొబిలైజేషన్ ఇస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. ఈ రకంగా రాష్ట్రంలో అతిపెద్ద కుంభకోణం జరుగుతోంది. హ్యామ్ రోడ్ల పేరుతో రూ.18 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు. రోడ్స్ అండ్ బిల్డింగ్స్ లో రూ.12 వేల కోట్లు, పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్‌లో రూ.6 వేల కోట్లు కలిపి భారీ స్థాయిలో అవకతవకలు జరుగుతున్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇస్తే అప్పటి ప్రతిపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి వద్దు అని గొడవ పెట్టారు. ఇప్పుడు అదే ప్రభుత్వం 10 శాతం మొబిలైజేషన్ ఇస్తోంది. ఇందులో కమిషన్లు తీసుకుని ఎన్నికల ఖర్చు కోసం పంపబోతున్నారు. ఈ వ్యవహారం పెద్ద స్థాయి స్కాం గా మారే ప్రమాదం ఉంది' అని ఆరోపించారు. ఈ టెండర్లకు సీఓటీ అనుమతి కూడా అవసరం లేకుండా, డిపార్ట్‌మెంట్ స్థాయిలోనే అనుమతులు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 34 టెండర్ ప్యాకేజీలలో ఇప్పటికే 24 టెండర్లు ఓపెన్ చేసినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ల మధ్య కుమ్మక్కుతో 20 నుంచి 30 శాతం వరకు అధిక ధరలకు టెండర్లు వేయించారని కూడా ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని, ప్రజల డబ్బును కాపాడాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## రోహిత్ రెడ్డి వ్యవహారంపై బీఆర్ఎస్ సీరియస్



మొదటిపేజీ తరువాయి..

అదే విధంగా పోలీస్ కేసు నమోదు అయిన నేపథ్యంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి నోటీసులు జారీ చేసినట్లు' నోటీసుల్లో పేర్కొంది. ఈ వ్యవహారం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని రోహిత్ రెడ్డికి పార్టీ ప్రధాన కార్యదర్శి పేరుతో నోటీసులు జారీ అయ్యాయి. ఈ అంశంపై ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని బీఆర్ఎస్ ఆదేశించింది. గడువులోపు సంతృప్తికరమైన వివరణ ఇవ్వకపోతే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకుంటామని పార్టీ అధిష్ఠానం హెచ్చరించింది. ఇకపోతే పైలట్ రోహిత్ రెడ్డి వ్యవహారాన్ని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై వారం రోజుల్లోగా స్పష్టంగా లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశించారు. షోకాజు నోటీసుకు గడువులోపు వివరణ సమర్పించకపోతే.. పార్టీ నియమావళి ప్రకారం వేటు వేస్తామని హెచ్చరిం చారు. కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ క్రమశిక్షణా వ్యవహారాల బాధ్యులు సోమ భరత్ కుమార్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగిన ఒక సమావేశంలో హాజరైన సమయంలో, అక్కడ మాదక ద్రవ్యాలు వినిగియోంచారని వివిధ మీడియా నివేదికలు, ఇతర విశ్వసనీయ సమాచారం ద్వారా పార్టీ ఉన్నత నాయకత్వం దృష్టికి వచ్చిందని షోకాజ్ నోటీసుల్లో తెలిపారు. ఈ వార్తలు విస్తృతంగా మీడియాలో ప్రసారం కావడంతో పాటు పార్టీకి, ప్రజల్లో కూడా తీవ్ర ఆందోళనలు కలిగించాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక బాధ్యతాయుతమైన రాజకీయ సంస్థగా చట్టపరమైన నిబంధనలు, నైతిక విలువలు పాటించడంలో విశ్వాసం కలిగిందని నోటీసుల్లో పేర్కొన్నారు. అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మత్త పదార్థాల వినియోగం లేదా వాటితో ఏ విధమైన సంబంధం కలిగి ఉండటాన్ని బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సంఘటనలో పైలర్ రోహిత్ రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణలు పార్టీకి తీవ్రమైన అపకీర్తిని తెచ్చిపెట్టాయని అన్నారు. అలాగే పార్టీ ప్రతితష్ట, విశ్వసనీయతకు భంగం కలిగించే అవకాశాలు కల్పించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశం మేరకు ఈ నోటీసులు అందిన తేదీ నుంచి 7 రోజుల్లోపు మీడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై జవాబును స్పష్టంగా వివరిస్తూ సమగ్రంగా లిఖితపూర్వక వివరణ సమర్పించాల్సిందిగా నోటీసులు ద్వారా ఆదేశిస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై పార్టీ నాయకత్వం సమగ్రంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకునే వరకు పార్టీ కార్యక్రమాలు, అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉండాల్సిందిగా ఆదేశించారు. గడువు తేదీలోగా సంతృప్తికరమైన వివరణ సమర్పించకపోతే పార్టీ రాజ్యాంగం, నియమావళి ప్రకారం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే మీపై తగిన క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం

మొదటిపేజీ తరువాయి..

చెప్పేదాంట్లో నిజాలు లేవంది. ఇదిలావుంటే పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ఘర్షణలు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరుపక్షాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని.. పాక్ సైనికులు జరిపిన కాల్పుల్లో నలుగురు అఫ్గాన్ సైనికులు చనిపోయినట్లు ఆ దేశాధికారులు చెప్పారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే కాబుల్‌లోని ఆస్పత్రిపై వైమానిక దాడికి పాల్పడినట్లు అఫ్గాన్ ఆరోపించింది.'కాబుల్‌లోని డి అడిక్షన్ సెంటర్‌పై పాక్ వైమానిక దళం దాడి చేసింది. ఈ దాడిలో భారీ ప్రాణ నష్టం జరిగింది. చాలా మంది గాయపడ్డారు. పాకిస్థాన్ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. దీనికి తగిన గుణపాఠం చెబుతాం' అని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. దాడి అనంతరం ఆస్పత్రిలో భారీ పేలుడు సంభవించడంతో.. ఆకాశంలోని భారీగా మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. మరో వీడియాలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాబూల్‌లోని డ్రగ్స్ రిహాబిలేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై సోమవారం రాత్రి 9 గంటలకు పాక్ వైమానిక దాడి జరిపిందని ఆఫ్ఘానిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి భవనం



చాలావరకు ధ్వంసమైందని పేర్కొన్నారు. దాడుల్లో 400 మంది వరకు మరణించారని.. సుమారు 250 మంది గాయపడ్డారని చెప్పారు. వైమానిక దాడులతో ఆస్పత్రి భవనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని.. వాటిని అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దాడిలో మాదక ద్రవ్యాలకు బానిసలైన వారి చికిత్స కోసం ఉపయోగిస్తున్న పరికరాలు చాలా వరకు ధ్వంసమయ్యాయని అఎ÷-గాన్ ఆరోగ్య శాఖ ప్రతినిధి షరాఫత్ జమాన్ తెలిపారు. మృతుల్లో ఎక్కువగా రోగులే ఉన్నారని పేర్కొన్నారు. కాగా, పాక్ దాడిని ఆఎ÷-గానిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తీవ్రంగా ఖండించారు. ఇది అఎ÷-గాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించే చర్యేనని అభివర్ణించారు. కాబూల్‌లోని ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేశారని ఆఎ÷-గానిస్థాన్ చేసిన ఆరోపణలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఆస్పత్రి లక్ష్యంగా ఎటువంటి దాడులు జరపలేదని స్పష్టం చేసింది. తాలిబాన్ సైనిక స్థావరాలు, ఆయుధ గోదాములు, ఉగ్రవాద మద్దతు కేంద్రాలే లక్ష్యంగా కచ్చితమైన దాడి చేశామని పాకిస్థాన్ సమాచార మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పౌరులకు, ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండానే జాగ్రత్త పడుతూనే దాడులు చేశామని స్పష్టం చేసింది.

## కొత్తగూడెంలో భారీగా గంజాయి పట్టివేత

భద్రాద్రి,మార్చి17(ప్రజాజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది. ఒడిశా నుంచి జహీరాబాద్‌కు కారులో గంజాయి తరలిస్తున్న ఓ యువకుడిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. భద్రాచలం ఇసుక ర్యాంప్ సమీపంలో ఆ యువకుడిని పట్టుకున్నారు. సుమారు 41 లక్షల రూపాయల విలువ గల దాదాపు 52 కేజీల ఎండు గంజాయిని ఆ యువకుడు తరలిస్తున్నాడు. ఆ యువకుడిని అరెస్ట్ చేసిన పోలీసులు గంజాయిని, కారును సీజ్ చేశారు.

## కూకట్‌పల్లి దోపిడీ కేసులో ముగ్గురి అరెస్ట్

**నిందితుల నుంచి రూ.77 లక్షల రికవరీ**

హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): కూకట్‌పల్లి ప్రాంతంలో జరిగిన భారీ దోపిడీ కేసులో పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.77 లక్షల రికవరీ చేశారు. పోలీసుల సమాచారం ప్రకారం.. కూకట్?పల్లిలో ఖుస్రు, అజిముద్దీన్ అనే వ్యక్తులు కోటి రూపాయల నగదును తీసుకుని వెళ్తుండగా వారిపై గుర్తు తెలియని నలుగురు దుండగులు దాడి చేశారు. కళ్లలో కారం చల్లి, వారి వద్ద ఉన్న కోటి రూపాయల నగదును తీసుకుని పరారయ్యారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. సీసీటీవీ కెమెరా దృశ్యాల ఆధారంగా రూ.1 కోటితో పరారైన నలుగురు దుండగుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశారు. మరొకరి కోసం గాలిస్తున్నారు.

## కేంద్ర నిధుల కోసం పోరాడండి

**ఎంపీలతో జితేందర్ రెడ్డి ప్రత్యేక సమావేశం**

న్యూఢిల్లీ,మార్చి17(ప్రజాజ్యోతి): ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పీ. జితేందర్ రెడ్డి అందుబాటులో ఉన్న ఎంపీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఎంపీలు కేంద్రం నుంచి నిధులు రాబట్టేలా కృషి చేయాలని సూచనలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున అద్వైత్ కుమార్ సింగ్ ఐఏఎస్ నూతనంగా సెక్రెటరీ కోఆర్డినేషన్ హోదాలో నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్ గురజాడ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం సాయంత్రం ఈ సమావేశం జరిగింది. సమావేశంలో కీలక అంశాలపై చర్చ జరిగింది. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కులపై ప్రత్యేక చర్చ జరిగింది. ముఖ్యంగా విభజన హామీల అమలు, తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలపై ఏ.పీ. జితేందర్ రెడ్డి.. ఎంపీలకు వివరించారు. అలాగే ఎంపీల అభిప్రాయాలు తెలుసుకున్నారు. వారి నుంచి సలహాలు స్వీకరించారు. వీలైనంత వరకు తెలంగాణ ప్రజలకు మేలు జరిగేలా ఎంపీలు కృషి చేయాలని సూచించారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర కీలక అంశాలపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. వీలైనంత త్వరగా పెండింగ్ సమస్యలు పరిష్కారం అయ్యేలా ఎంపీలు కృషి చేయాలని ఏ.పీ. జితేందర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో ఎంపీలు డా.మల్లు రవి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, రామసహాయం రఘురామిరెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, రెసిడెంట్ కమిషనర్ డా.శశాంక్ గోయల్, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, తెలంగాణ భవన్ అధికారులు పాల్గొన్నారు.

## లోక్‌భవన్‌లో ఉగాది ఉత్సవాలు

హైదరాబాద్,మార్చి17(ప్రజాజ్యోతి): తెలంగాణ లోక్‌భవన్‌లో ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. గవర్నర్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆహుతులను స్వయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఇక్కడికి విచ్చేసిన విశిష్ట అతిథులకు, ఆహ్వానితులకు, లోక్ భవని పరివార్ సభ్యులకు మరియు కళాకారులకు పేరు పేరున నాహృదయపూర్వక నమస్కారములు అని అన్నారు. మీ అందరికీ శ్రీ 'పరాభవ' నామసంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ నూతన సంవత్సరం మీ కుటుంబాల్లో ధన, ఆరోగ్య, సంతోషాలను నింపాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. అరవై ఏళ్ల కాలచక్రంలో 'పరాభవ' 40 వ సంవత్సరం.. పరాభవ అంటే.. మనలోని అహంకారాన్ని, చెడు ఆలోచనలను ఓడించి, విజయానికి పునాది వేసేదని అర్థం. ఈ సంవత్సరం మనందరి అభ్యున్నతి సంవత్సరంగా మారుతుందని నా విశ్వాసం అని గవర్నర్ శుక్లా ఆకాంక్షించారు. మన తెలంగాణ రాష్ట్రం మరియు దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. గత అనుభవాల నుండి నేర్చుకుంటూ, మరింత నిబద్ధతతో, సేవాభావంతో మన లక్ష్యాల వైపు అడుగులు వేయాలి. ఉగాది అంటేనే కొత్త శకం. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి మన జీవితంలోని కష్ట సుఖాల కలయికను సూచిస్తుంది. ఈ ఏడాది రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలతో తెలంగాణ కళకళలాడాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క,మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ విషయంలో స్పీకర్‌దే తుది నిర్ణయమని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జీవన్‌రెడ్డిని పార్టీ ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదన్నారు. బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత కేసీఆర్ రావాలని కోరారు. కేసీఆర్ అనుభవం అసెంబ్లీకి అవసరం. మంత్రుల మార్పులు, చేర్పుల్లో సీఎంకే పూర్తి స్వేచ్ఛ ఉందని శ్రీధర్‌బాబు అన్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967